అమృతాంజనవారి ఘరమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

300964

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 349 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 25-3-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

పాఠ్యగ్రంథ ప్రచురణ ప్రభుత్వం చేయదు

ఇన్స్పెక్టర్లకు కుప్పుస్వామి సంఘ సిఫార్సు అమలుకాదని మంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 23 : పాఠ్యగ్రంథాలను ప్రచురించేందుకు ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటుచేయడం ప్రస్తుతానికి అవసరమని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై శ్రీ గోవిందరాజులు సంఘం చేసిన సిఫార్సులను పరిశీలించి ప్రభుత్వం ఇట్లా నిర్ణయించిందని ఇవాళ శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయాన విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభి రామారావు చెప్పారు.

పాఠ్యగ్రంథాల ప్రచురణ సంస్థను ఏర్పాటు చేయవలసినదిగా శ్రీ గోవిందరాజులు సంఘం సిఫార్సు చేసింది. అయితే ప్రారంభంలో ఇందుకు డబ్బు అవసరం. ఈ సంస్థ ఏర్పడి పని ప్రారంభించడానికి రు. 10 లక్షలు కావాలి. ఇటువంటి సంస్థ ప్రస్తుతానికి అవసరమని ప్రభుత్వం నిర్ణయించడానికి ఇదొక కారణమనికూడా మంత్రి చెప్పారు.

1954 మేలో కుప్పుస్వామి సంఘం ప్రాథమిక విద్యాసమస్యలను పరిశీలించి ప్రాథమిక పాఠ్య గ్రంథాలను ప్రభుత్వమే ప్రచురించాలనీ, వర్తకుల యథేచ్ఛాపద్ధతులకు వదలరాదనీ సిఫార్సు చేశారు.

తీరా 1956 మార్చి నాటికి పాఠ్య గ్రంథ ప్రచురణకు అనువైన పద్ధతులను సూచించవలసినదిగా శ్రీ గోవిందరాజులునాయుడు అధ్యక్షతన మరొక సంఘాన్ని నియమించారు. వారు ఇలాటి ప్రచురణలకు ఒక ప్రత్యేక సంస్థ ఉండాలని సిఫార్సుచేశారు. ఈ సిఫార్సునుకూడా ప్రభుత్వం వాయిదా వేసింది.

కేరళ మహారాష్ట్ర ఒరిస్సా కాంగ్రెసులు

ప్రజలతో నిత్యసంబంధాలుండాలి

న్యూఢిల్లీ, మార్చి 23: మహారాష్ట్ర కేరళ, ఒరిస్సాలలో కాంగ్రెసుసంస్థను, బాగా కట్టుబిట్టం చేయడానికి, ప్రజలతో తరుచు సంబంధాలు పెట్టుకోవడానికి, వీలుగా గట్టి చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాన్ని కాంగ్రెసు కార్యవర్గం నేటి సాయింత్రం సమావేశంలో పలువురు వెలిబుచ్చారు.

స్థానికంగా సంస్థలోని లోపాలు, ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రతిపక్షాలు చేసిన ప్రయత్నాలు, పైగా కేరళలో ముఖ్యంగా భూమిసమస్య, నిరుద్యోగం, వంటివి కాంగ్రెసు పరాజయాలకు కారణమని అభిప్రాయ పడ్డారు.

గత ఎన్నికలలోకంటే యీ సారి ఎన్నికలలో కాంగ్రెసు వోట్ల శాతం పెరిగిన విషయాన్ని కూడా సభ్యులు శ్రద్ధగా గమనించారు. బహుళపక్ష వోటింగ్ మూలంగా ఎక్కువ స్థానాలు రాలేదని అంగీకరించారు.

బందరులో దౌర్జన్యాలు

స్కూల్‌ఫైనల్ పరీక్షలో కాపీకొట్టిన విద్యార్థులు

బందరు, మార్చి 22: రామానాయుడు పేటలోని హిందూ ఉన్నతపాఠశాల భవనంలో ఏర్పాటుచేసిన స్కూల్ ఫైనల్ పరీక్షాకేంద్రంలో నిన్న ఇరువురు విద్యార్థులు కాపీకొట్టుతూ ఉండగా సూపరింటెండెంటుగాఉన్న శ్రీ కె. ఆనందరావు వారిని పట్టుకొన్నారు. ఆ ఇరువురు విద్యార్థులను పరీక్షహాలు నుంచి బయటికిపంపించి వారిని పాఠశాలలనుంచి బహిష్కరించమని సిఫార్సుచేస్తూ సూపరింటెండెంటు అధికారులకు ఫిర్యాదుచేశారు.

నిన్న బందరులో అన్ని కేంద్రాలతో పాటు స్కూల్ ఫైనల్ పరీక్షలు ప్రారంభమైనవి. గుడివాడలో కేంద్రం ఎత్తివేసినందున అక్కడి పురపాలక సంఘ ఉన్నతపాఠశాల విద్యార్థులకు రామానాయుడుపేట బ్రాంచిలో కేంద్రం ఏర్పాటుచేశారు. వారిలో ఇరువురు ఇంగ్లీషు రెండవ 'పేపరు'కు సమాధానాలు వ్రాయడంలో ఇంటి వద్దనుంచి తెచ్చుకొన్న పాఠ్యగ్రంథాలలోనుంచి కాపీచేస్తూఉండగా దొరకిపోయారు.

నోబుల్ ఉన్నతపాఠశాలకేంద్రంలో నిడుమోలు బోర్డు ఉన్నతి పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ బి. వెంకటేశ్వరరావు పరిశీలకుడుగాఉండి, కొందరు విద్యార్థులు కాపీచేస్తూఉండగా వారిని పట్టుకొని, హెచ్చరించారు. నిన్న పరీక్షముగిసినతరువాతి ఆయన పట్టణంలోకివస్తూఉండగా ప్రభుత్వ ఆస్పత్రికి సమీపంగా కొందరు విద్యార్థులు ఆయనను కొట్టినట్లు తెలుస్తున్నది. ఆయనగాయాలకు ఆస్పత్రిలో చికిత్స పొందారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

పత్తిధరల జూదంపై ప్రభుత్వ నిషేధచర్యలు

హైదరాబాదు, మార్చి 22: ప్రతి ఫరలపై జరిగే జూదాన్ని ఆపేందుకు కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవలసిందిగా ఉద్యోగులకు ఉత్తరువులు జారీ చేశామని రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇవాళ శాసన సభలో ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

1956 సంవత్సరం నవంబరు మాసాంతానికి నెల్లూరు జిల్లాలో ఈజూదానికి సంబంధించిన 700 నేరాలను ఉద్యోగులు అరికట్టి తీశారని మంత్రి సభ్యులకు వివరించారు.

ముందు మీరే నేర్చుకోవాలి

న్యూఢిల్లీ, మార్చి 23: యంత్రాలే కాదు; మనుష్యుల మనస్సులలోకూడా తుప్పు పట్టడం అనేది ఉంది, అని అఖిల భారత వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య వార్షిక సభలో ఇవాళ అధ్యక్షులు శ్రీ సింఘానియా అన్న మాటలకు శ్రీ నెహ్రూ వారిని ఎంతో మెచ్చుకున్నారు.

అయితే ఈ మాటల్ని పెద్దపెద్ద అక్షరాలలో వ్రాయించి, ఈ వాణిజ్య సభా మందిరాలు అన్నిటిలోనూ అందరికీ కనపడేలా బల్లలు తగిలించుకోడం మంచిదని శ్రీ నెహ్రూ సలహా ఇచ్చారు.

రాష్ట్రంలో మరొక మహిళా పంచాయతీ

విజయవాడ తాలూకా నందిగామలో

విజయవాడ, మార్చి 24: ఈ తాలూకాలోని నందిగామ గ్రామానికి త్రొత్తగా ఏర్పాటైన పంచాయతీ ఎన్నికలు ఇటీవల జరిగాయి. అందరూ మహిళలే ఎన్నికయ్యారు.

వారిపేర్లు : శ్రీమతులు రాయల వెంకటరత్నమ్మ, ఉప్పు రాఘవమ్మ, షేక్ గాలేబీ, మైల ఆనందం, నీలం ఆదెమ్మ, బండి మహాలక్ష్మి.

నెల్లూరు జిల్లా పవ్వేరు గ్రామ పంచాయతీకి కూడా అందరూ మహిళలే ఎన్నికైనట్టు పాఠకులకు విదితం.

ఆంధ్రరాష్ట్రంలో అంతరరాష్ట్ర సమస్య

సబ్ ఇన్‌స్పెక్టర్ చర్యపై శాసనసభలో వివరణ

హైదరాబాదు, మార్చి 23 : పూర్వపు హైదరాబాదు శాసనసభ హక్కులకు భంగంకలిగించిన ఒకసబ్ ఇన్స్పెక్టరును క్షమార్పణ తెల్పుకొనుటకు గాని, మందలింపు గాని ఈ సభ ముందు హాజరు పెట్టాలా అక్కర లేదా అనే విషయమై నిర్ణయాన్ని సభాపతి శ్రీ కాశీశ్వరరావు నిలిపి వుంచారు.

ఈ విషయాన్ని మార్చి 28 వరకు వాయిదా వేస్తూ అంతవరకూ ముఖ్యమంత్రి హామీమీద అరెస్టుకు తిగువును నుతాత్కాలికంగా ఆపుచేశారు. వాయిదా లోగా సబ్ ఇన్ స్పెక్టరు క్షమార్పణ ఇవ్వగలడని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఇవ్వాళ సభవారు. గంటన్నర సేపు హైదరాబాదు శాసనసభలో తీర్మానం కాకుండగా వున్న హక్కుల సమస్యను ఆంధ్రప్రదేశ్ శాసనసభచేబట్టటంలోగల ఔచిత్యాన్ని గురించి చర్చించారు.

ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ శాసన సభ హక్కుల సంఘానికి పంపాలని ముఖ్యమంత్రి అన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య దీనిని తిరగలోడటానికి వ్యతిరేకించి సభాపతి ఉత్తరువు అమలు కావాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు రాష్ట్రానికి వారసులుగాన ఈ సమస్యను పరిశీలించటానికి తమకు అధికారం వుందని సభాపతి చెప్పారు.

ప్రశ్నల కాలం అవగానే సభాపతి ఒకముఖ్యప్రకటనచేయవలసివుందంటూ ఇట్లా అన్నారు: ఇది సభ అధికారాలు, హక్కులకు సంబంధించిన విషయం. ప్రత్యేకంగా శాసనం జరిగేవరకూ ఇంగ్లండు పార్లమెంటుకు వున్న అధికారాలు ఈ సభకు కూడా వుంటాయనీ రాజ్యాంగం విధిస్తున్నది. శాసన సభ సభ్యుని నిర్బంధించినపుడు ఆ అధికారి వెంటనే సభాపతికి తెలుపవలసి వుంది. నిర్బంధించే అధికారి అంగుకు భిన్నంగా వ్యవహరించటం సభహక్కులకు భంగం; సభను అవమానించటం క్రిందకి వస్తుంది. పాల్వంచ పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. సీతారామయ్య అనే ఆయన మేజస్ట్రేటు నుంచి అనుమతి లేకుండా శాసన సభా సభ్యుడు శ్రీ. కె. యల్. నరసింహారావును (ఇల్లెందు) 1952 మే 24 న గట్టెగూడెంవద్ద అరెస్టుచేసి పాల్వంచ మాజిస్ట్రేటుముందుంచారు. మేజిస్ట్రేటు అదేరోజున సాయంత్రం 7 గంటలకు ఖయిదుకు పంపాలన్నారు. మే 26 న నరసింహారావును జామీనుమీద వదిలారు. ఈ అరెస్టు సమాచారాన్ని పోలీసు అధికారి హైదరాబాదు శాసన సభ సభాపతికి తెలియజేయలేదు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ సీతారామయ్య పై చర్య తీసుకోగోరుతూ సభాపతికి విన్నవించారు. ఈ విషయం హక్కుల సంరక్షణ సంఘానికి పంపగా వారు విచారించారు. సంబంధించినవారు నిజాన్ని ఒప్పుకున్నారు. సభాపతికి తెలియజేయాలని తనకు ఆజ్ఞలేదని ఇన్‌స్పెక్టరు చెప్పారు. ఈవిషయాన్ని హైదరాబాదు ప్రభుత్వ అంతరంగికశాఖ కార్యదర్శి నిజం కాదన్నారు. డిసెంబరు 10 న సంఘం నివేదికను సమర్పిస్తూ సభ హక్కులను నిర్లక్ష్యం చేసినందుకు సభకు పిలిపించి సీతారామయ్యచే క్షమార్పణచెప్పించాలని అన్నారు. ఈ తీర్పు అమలు జరిగేలోగా సీతారామయ్యను విశాఖపట్నంకు బదిలీచేశారు. అంతట ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్ర ప్రభుత్వం మార్చి 25 న ఆ ఇన్‌స్పెక్టరును తామే మందలిస్తామని హైదరాబాదు ప్రభుత్వానికి తెలియజేశారు. 1955 మార్చి 10 న సభాపతి ఈ విషయాన్ని హైదరాబాదు శాసనసభ ముందుంచారు. మరల హక్కుల సంరక్షణ సంఘానికి పంపగా వారు. ఆంధ్రప్రభుత్వం సీతారామయ్యను హాజరు పెట్టుటకు అంగీకరించనిఎడల హైదరాబాదులో అడుగుపెడితే సీతారామయ్యను అరెస్టు చేయుటకు ఉత్తర్వు జారీ చేయవలసిందని కోరారు. కొంతవుత్తర ప్రత్యుత్తరాలయిన దరిమిలా ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల విలీనము జరిగే సమయంలో బహిరంగంగా పోలీసు ఉద్యోగిని మందలించటం ఉచితంగాదనిఆంధ్ర ప్రభుత్వం చివరికి నిరుడు సెప్టెంబరు 24 న వ్రాసింది. ఈ విషయాన్ని హైదరాబాదు ప్రభుత్వం సభాపతికి తెలియజేసింది. నవంబరు 1 న తెలంగాణా ప్రాంతం ఆంధ్రలో కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. నరసింహారావు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడుగా వున్నారు. ఆంధ్రప్రదేశ్ హైదరాబాదుకు వారసరాష్ట్రం. అందువలన ఈ నేరంపై దరిమిలా చర్యనిమిత్తం నా ముందుకు వచ్చింది. నేను బాగ్రత్తగా పరిశీలించి ఇన్‌స్పెక్టరు సీతారామయ్యను మార్చి 23 లోగ సభముందు

(5 వ పుట చూడుడు)

భద్రాచలంలో పెన్సిళ్ల ఫ్యాక్టరీ

ప్రభుత్వ ఆలోచన

హైదరాబాదు, మార్చి 22 : భద్రాచలం, తోడవరం, ఎల్లవరం తాలూకాలలోనూ రంపచోడవరం కొండలలోను, గ్రాఫైట్, ఇనుము ఖనిజాలు దొరుకుతవి. మృణ్మయ పరిశ్రమకు పనికివచ్చే మట్టికూడా దొరుకుతుందని ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శాసన సభలో ఇవాళ చెప్పారు.

ప్ర: అయితే భద్రాచలంలో పెన్సిళ్ళను తయారుచేసే ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే విషయం ఆలోచించారా?

జ: ఆలోచిస్తాము.

ప్ర: అయితే పెడతారనా? పెట్టరనా?

జ: పెట్టమని కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మంత్రి చెప్పిన సమాధానం అర్థం కావడం లేదు.

సభాపతి: పోనీలెండి. ఎంత అర్థం కాకపోతే అంత మంచిది. (నవ్వు)

ప్రభుత్వ శాఖలలోని మోటారుకార్లు

ప్రభుత్వ శాఖల అధీనంలోని మోటారుకార్లూ, జీప్‌లను ఆయాశాఖల ఉద్యోగులు సొంతపనులకు వాడుకొంటున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలియదు. అలా చేయవద్దని ఆదేశించే [illegible] లేదని శ్రీ ఎస్. బుచ్చయ్య [illegible] ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

[illegible] మోటారు కార్లన్నింటికీ శాఖలు వేపెయ్యవలసినదిగా వ్యవసాయశాఖ డైరెక్టరు వుత్తరువు [illegible] చేశారేమో తెలియదనీ, అది మంచి పద్ధతియే అదే విధంగా ఇతర శాఖలు కూడా చేసే సంగతి ఆలోచిస్తామని ముఖ్య మంత్రి వివరించారు.

నాగార్జునసాగరం ప్రాజెక్టు భూములు

నివేశన స్థలాలుగా ఇచ్చే వుద్దేశంతో నాగార్జునసాగర ప్రాజెక్టు కింద అవాక్రమితంగా వున్న భూములను సేవ్యానికి ఎవరికీ ఇవ్వవద్దని 1955 జూలైలో ప్రభుత్వం వుత్తరువులు జారీచేసిందని శ్రీ స్వర్ణవేమయ్య ప్రశ్నకు రెవెన్యూ మంత్రి సమాధానమిచ్చారు.

ఈ ఉద్దేశంతోనే హుజూరునగరం, మిర్యాలగూడెం తాలూకాలలో భూములను కవులకు ఇచ్చేపనిని నిలిపివేశారు. మిర్యాలగూడెంలో 9400 ఎకరాలూ, హుజూరు నగరంలో 11,190 ఎకరాల భూమి ఉన్నది. మిరియాలగూడెంలో 8541 ఎకరాలూ, హుజూరునగరం తాలూకాలలో 3697 ఎకరాలూ కవులకు ఇచ్చారని మంత్రి వివరించారు. భూమిని పాడుచేస్తున్నవారే పట్టాదారులయితే తప్ప, పట్టాదారులుకాని పాగుదారులకు పట్టాలను ఇవ్వరని కూడా మంత్రి చెప్పారు.

దూది జూదం

రాష్ట్రంలో దూది జూదం జరుగుతున్నదన్న సంగతి ప్రభుత్వానికి తెలుసు. ఇటువంటి నేరాలుచేసేవారిపై

(5 పేజీ చూడుడు)

చేనేత రుమాళ్ల పరిశ్రమ అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

చీరాల, మార్చి 21: చేనేత రుమాళ్ల పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వ సహాయం పొందే నిమిత్తమై ఇక్కడ ఒక సహకార సంఘం స్థాపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నది. ఈసందర్భంలో గుంటూరుజిల్లా సహకార సంఘాల అసిస్టెంట్ డెప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఆదినారాయణ, పరిశ్రమలశాఖ అధికారులు కొందరు క్రిందటి శనివారంఇక్కడికి వచ్చి, రుమాళ్ల పరిశ్రమకు సంబంధించిన వారితో చర్చలు జరిపారు.

జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అక్కలశోటయ్య చేనేత పారిశ్రామికులను సహకార సంఘంలో సభ్యులుగా చేర్పించడానికి కృషిచేస్తున్నారు.

చీరాల-పేరాలలో రుమాళ్ల పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 11 వేల రూపాయలు ఋణంగాను, 3,000 రూపాయలు గ్రాంటుగాను మంజూరు చేసినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ సహాయము పొందడానికిగాను సహకార సంఘం ఏర్పరచమని కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది.

ఇక్కడ తయారు అయ్యే రుమాళ్లు ఆసియాలో ప్రసిద్ధి చెందినవి. (స్వ.వి.)

స త్తూ లేదు చి త్తూ లేదు

ఆంధ్రప్రభుత్వ అంతరంగం

హైదరాబాదు, మార్చి 28 : ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం రద్దుచేయాలనే "సత్సంకల్పం"గానీ, తెలంగాణ ప్రాంతంలో మద్యనిషేధాన్ని విస్తరింపచేయాలనే "దుస్సంకల్పం"గాని ప్రభుత్వానికి లేదని ఆంధ్రప్రదేశ్ అంతరంగికశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇవ్వాళ శాసనసభలో చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధం లేనందున ఆంధ్రప్రాంతంలో గూడా మద్యనిషేధమును తీసివేస్తారా యని శ్రీ మందపాటి నాగిరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ ఇంకా ఇట్లా అన్నారు :- "మద్యనిషేధంవల్ల ప్రజాసామాన్యం, ముఖ్యంగా హరిజనులు బాధపడ్డారు. మద్యనిషేధం చట్టాలు సరిగా అమలుజరగటం లేదని చెప్పి అసలు నిషేధాన్నే నిషేధించటం సబబుకాదు. దేశంలో నేరాలు జరుగుతున్నాయని చెప్పి నేరస్థుల చట్టాన్నే రద్దుచేయలేదు గదా. మద్యనిషేధం తప్పకుండా వుండాలి. అప్పుడప్పుడు శాసనోల్లంఘన జరగవచ్చు. అంతమాత్రంచేత చట్టాన్ని రద్దుచేయకూడదు."

మరో ప్రశ్నకు సమాధానంగా మద్యనిషేధం అమలుకుఎంతఖర్చుఅవుతోంది అడిగా తెల్పటానికి వీలులేదని మంత్రి చెప్పారు.

దొంగ వ్యాపారి అ ని తె లు సు

కానీ దేశం కోసమే అ ను మ తి!

న్యూఢిల్లీ, మార్చి 23 : దొంగ వ్యాపారంచేసి, అధికలాభాలను గడిస్తాడని తెలిసిఉన్నా, ప్రజలకోసం ఆయనకు అనుమతుల నిచ్చామని లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానంఇస్తూ, ఆర్థికమంత్రి కృష్ణమాచారి తెలిపారు.

"ఆర్థిక మంత్రిగా శ్రీ టి. టి. కృష్ణమాచారి విదేశీ మారక ద్రవ్యలోటును ఎదుర్కొనవలసి రావడం వాణిజ్య మంత్రిగా శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన పనివల్లనే" అని వాణిజ్య ప్రముఖుడు శ్రీ కిలాచంద్ చేసిన విమర్శకు శ్రీ కృష్ణమాచారి గొంతెత్తి ఇలా జవాబు చెప్పారు.

"ఏ వర్గంనుంచి అయినా ప్రతిఫలం కోరక తెలివితక్కువ వాడినయినట్లయితే, ఇప్పటికన్నా ఎక్కువ తెలివితక్కువవానిగా ఉండేవాడిని. స్నేహితుడు శ్రీ కిలాచంద్‌కు ఓ విషయం చెప్పదలచుకొన్నాను. ఈ దేశానికి మేం ఎంతో సేవచేశాం. అలా చేయడంలో బీదవారికి కొంత అన్యాయం జరిగింది. ఎందుచేతనంటే, ధనికులకు అధిక సౌకర్యాలు కలుగచేశాం. ఎందుచేతనంటే- దేశ సంపద అభివృద్ధి పొందాలని మేం కాంక్షించాం. నేను అనుమతి ఇచ్చిన వ్యక్తి దొరగవ్యాపారం చేస్తాడని నాకు తెలుసు. ఇలాంటి అనుమతులు పుచ్చుకొన్నవారు పన్నులు చెల్లించలేదని కూడా తెలుసు; అధిక నిల్వలకు అనుమతుల నీయడంవల్ల వీరు అధికలాభాలు గడిస్తున్నారనీ తెలుసు. వినియోగదారులు సెత్తురు పీలుస్తున్నామని సైతం నాకు తెలుసు. ఎందువల్లనంటే, వ్యాపారులు తమ ఇనుపచ్చిన ధరలకు సరకులను అమ్మేసరుపాయం భారతదేశంలోఉంది. ఇదంతా నేనూ, నాప్రభుత్వమూ దేశశ్రేయస్సు దృష్ట్యా చేశాం. అంతే కాని, వ్యాపారస్తుల శ్రేయస్సు కోసంచేయలేదు."

బాగ్దాద్‌కూటానికి అమెరికా సహాయం

వాషింగన్, మార్చి 23 : ఐసెన్‌హోవర్ పథకం ప్రకారం పశ్చిమ ఏషియా రాజ్యాలలోని బాగ్దాద్ కూటరాజ్యాలకోసం టర్కీ నుంచి పాకిస్తాన్‌కు పెద్ద రహదారి నిర్మించే విషయం అమెరికా ప్రత్యేక ప్రతినిధి శ్రీ జేమ్స్ రిచర్డు చర్చిస్తారని ఇక్కడి అధికారులు తెలుపుతున్నారు.

అంకారానుంచి కరాచీకి విమానాలకు దూరం 2800 మైళ్లు. ఈరహదారి ఏర్పడితే యుద్ధావసరాలకు ఎంతో ప్రధానమైనదిగా ఉపకరిస్తుంది.

అభివృద్ధికోసం కఠినచర్యల అవలంబన

ప్రస్తుత ఆర్థికస్థితిపై కృష్ణమాచారి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23 : "యుద్ధకాలంలో మాదిరిగా తీవ్ర ఆర్థిక చర్యలు తీసుకోవలసి వచ్చినాసరే, ద్వితీయ ప్రణాళికను ఆచరణలోపెట్టి తీరుతాము" అని లోక్ సభలో ఆర్థికమంత్రి స్పష్టంచేశారు. ఐతే తలకుమించిన త్యాగం చేయమని ప్రజలను కోరేదిలేదని కూడా ఆయన తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక దుర్భర పరిస్థితి కారణంగా ద్వితీయప్రణాళికకు కేటాయించిన మొత్తాన్ని తగ్గించాలని ప్రముఖ పారిశ్రామికుడు శ్రీ తులసీదాస్ కిలాచంద్, హిందూ మహాసభ నాయకుడు శ్రీ యస్. పి. ఘటర్జీ స్వతంత్రసభ్యుడు డాక్టర్ జైసూర్య ప్రభృతులు తాత్కాలికబడ్జెట్‌పై జరిగినచర్చలో చేసిననూచనకు, ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి సమాధానం ఇస్తూ, పైరీతిని పేర్కొన్నారు. ఎలాంటి తీవ్రపరిస్థితి కలిగినాసరే, ద్వితీయప్రణాళికను అమలుచేసి తీరతామని ఆయన స్పష్టంచేశారు.

ద్వితీయప్రణాళిక లక్ష్యాలను సాధించడంలో అవిరామకృషి చేస్తామనీ, ప్రభుత్వం తన శక్తిసామర్థ్యాలను ఉపయోగించి ఇందుకుతగిన ఆధారాలను అన్వేషిస్తుందనీ శ్రీకృష్ణమాచారి తెలిపారు. త్యాగంచేయలేని పరిస్థితులలోఉన్నవారినితీవ్రకమించిన త్యాగం చేయమని ప్రభుత్వం కోరదనికూడా ఆయన అన్నారు.

ప్రణాళికమొత్తాన్ని బిరువం తగ్గించాలని ఈమధ్య ప్రణాళికాసంఘ సలహాదారుడు శ్రీ ఇ. పి. మోహన్ చేసిన ప్రసంగాన్ని శ్రీ కిలాచంద్ పేర్కొన్నారు. ఇందుకు ఆర్థికమంత్రి ఇలా సమాధానంఇచ్చారు.

"ప్రణాళికా సంఘం శ్రీ ఇంజినీరు ఉద్యోగి చెప్పిన విషయాన్ని తెలివైన వారెవ్వరూ ప్రస్తావించరు. ప్రభుత్వంలోఉన్న నేనూ, నా సహచరులూ చెప్పే విషయాలనే ప్రమాణంగా తీసికోవాలి. కాని ఎక్కడోఉన్న ఒక ఉద్యోగి చెప్పిన విషయాన్ని కాదు. ఈ ప్రణాళికను అమలుచేయడానికి, దృఢ నిశ్చయంతోఉన్నాం. ఈ ప్రణాళికలో ములుగుతామా, ములుగుతాం, అంతే. కాని ములుగమనే మాటకిచ్చినట్లయితే ఈ ప్రణాళికతో ఈదుకుంటూవెళ్లి అవతలిగట్టు చేరతాం."

చిన్న చిన్న ఉద్యోగులకు గృహవసతుల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు విరాళం ఈయలేనిస్థితిలో ఉన్నందువల్ల ఈ నిబంధనను కేంద్రం తొలగించవలసి వచ్చిందన్నారు. వీలు కలిగినంతవరకూ తిక్కువ జీతాల తరగతి ప్రజలకు సహాయం చేసేబాధ్యతను ప్రభుత్వం వహించాలని ఎన్నికలఅనంతరం తాము కృతనిశ్చయంతో వచ్చామన్నారు. దేశరక్షణకుకొంచెం ఎక్కువ మొత్తమే ఖర్చు పెట్టవలసివచ్చిందన్నారు.

ప్రణాళికపై విదేశాలలోని విమర్శకులను శ్రీ కృష్ణమాచారి రెండుభాగాలు చేశారు. భారతదేశప్రణాళిక ఆశాపూరితంగాఉంటే తమవ్యాపారం దెబ్బతింటుందని భావించేవారు కొంతమందీ; ఇలాంటి ప్రణాళికవల్ల తమవ్యాపారం అభివృద్ధి పొందుతుందనుకొనేవారు మరికొంతమందీ అన్నారు.

ఉన్నయధార్థాల సన్నిహితి ప్రజలకు వివరించి, దేశాభివృద్ధికి ఇంత త్యాగం మీరుచేయవలసి ఉంటుంది అని విజ్ఞప్తిచేస్తే, భారతదేశప్రజలు వెనుకంజవేయరనే ఆశిస్తున్నాను. ప్రజలకుచేసిన విన్నపం ఎప్పుడూ కోరగాకుండాపోదు అన్నారు.

జాతీయం చేసినతరువాత భీమా వ్యాపారం దెబ్బతింది; ఇందువల్ల భీమా సంస్థవ్యాపారాభివృద్ధికి కృషిచేయ[illegible]

హరిజనులు, గిరిజనులు మొదలగా వెనుకబడిన జాతులకిచ్చిన సదుపాయాలను తక్కువ ఆదాయంగల ప్రజలు ఎందుకు పరిత్రంచేయరాదన్న విషయం ప్రస్తావించి, దురదృష్టవశాత్తు ఈ దేశంలో హరిజనులకన్నా అధ్వాన్న స్థితిలో అనేకులు వున్నారన్నారు.

కేంద్రం ఇస్తున్న ధనాన్ని రాష్ట్రాలు ఎలా వినియోగిస్తున్నాయో పరిశీలించడానికి ఒక సంఘాన్ని వేయాలని కిలాచంద్ సూచించారు. రాష్ట్రాల ఆదాయాలను మించి బడ్జెట్ [illegible] న్నారని అనడమే తలవంపు గా [illegible] స్తున్నాయనీ, అలాంటి పద్ధతి [illegible] కేంద్రం ఇచ్చిన సొమ్మును ఎలా [illegible] యోగించేది విచారించే సంఘాన్ని [illegible] యేమంటాయో అనుకుంటున్నా[illegible] నన్నారు.

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి

వచ్చే వారంలో నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 23 : రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిని పార్లమెంటరీ బోర్డు సమావేశంలో బహుశః వచ్చేవారం నిర్ణయిస్తారని తెలిసింది. వివిధ రాష్ట్రాల శాసన సభ కాంగ్రెసు పక్షాల నాయకుల ఎన్నిక సమస్యను కూడా త్వరలోనే చర్చిస్తారని ఒక ప్రతినిధి చెప్పారు.

ఈ ఎన్నికలను పర్యవేక్షించడానికి పంజాబ్, మధ్యప్రదేశ్, అస్సాంలకు శ్రీ శ్రీమన్నారాయణను, మద్రాసు, ఆంధ్ర, మైసూరు, లకు శ్రీ కె. టి. మాధవన్‌నాయరును, రాజస్థాన్, బీహారు ఒరిస్సా, లకు శ్రీ శ్రీ యం. యం. చౌదరిని నియమించారు.

వ్యవసాయ నిపుణులు

న్యూఢిల్లీ, మార్చి 23 : వ్యవసాయానికి దేశంలో నిపుణులు ఎంతమంది కావలసి ఉంటారో, శిక్షణ ఎలా ఇప్పించాలో పరిశీలించడానికి భారత ప్రణాళికా సంఘం 12 మంది సభ్యులతో వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ పి. యన్ ధాపర్ అధ్యక్షత క్రింద ఒక పరిశీలక సంఘాన్ని నియమించింది.

అస్సాంలో కాంగ్రెసు జాతీయ మహాసభ

న్యూఢిల్లీ, మార్చి 23 : అస్సాంలో వచ్చే జనవరి 18, 19, 20, తేదీలలో భారత జాతీయ కాంగ్రెసు వార్షిక మహాసభలను జరపాలని కాంగ్రెసు కార్యవర్గం నిశ్చయించింది. అయితే స్థలం విషయమై అస్సాం కాంగ్రెసు నిర్ణయిస్తుంది. జూన్ 1, 2, తేదీలలో కాంగ్రెసు సంఘ సమావేశం ఇక్కడ జరుపుతారు.

కేరళలో కమ్యూనిస్టులు ఏమి సాధిస్తారూ?

డాక్టరు లోహియా సందేహాలు

హైదరాబాదు, మార్చి 24: "కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడితే ఏమిచేయగలుగుతుందీ? కొంతకాలం ఆ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రజాసోషలిస్టు ప్రభుత్వం ప్రజలపై కాల్పులనుజరిపించి అధికారంలోంచి వైదొలిగినది. ఇక ఇప్పుడు కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే ఒకచెంప తమపరిస్థితిని స్థిమితపరుచుకుంటూ, మరొకచెంప కేంద్రప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించవలసిన పరిస్థితిలో వీరు ఏమిచేయగలుగుతారూ?" అని నిన్న సాయంకాలం ఇక్కడజరిగిన బహిరంగసభలో ప్రజాసోషలిస్టు పార్టీనాయకుడు డాక్టరు రామ్‌మనోహర్ లోహియాఅన్నారు.

ఎన్నికల అనుభవాన్ని ప్రస్తావించి డాక్టరు లోహియా ఇట్లా చెప్పారు: "ఈ ఎన్నికలలో కాంగ్రెసు తన పరిస్థితినేమీ చక్కపరచుకోలేక పోయిందన్నది చాలా ముఖ్యవిషయం. గాంధీజీ రోజులలో నూటికి 85 వోట్లు కాంగ్రెసుకు ల

ఆంధ్రపత్రిక

పయాపైన మానములో 1-4-57 తేదీ నుండి అదివారపు సంచికతో సహా చందా వివరములు.

	రూ.	(నయా) పైసలు
సంవత్సర చందా	28	00
అర్ధ సంవత్సర చందా	14	00
3 మాసముల చందా	7	00
నెల చందా	2	50
విడిప్రతి సాధారణ దినములలో		7
ఆదివారపు దినపత్రిక		13
— సచిత్ర వారపత్రిక		
సంవత్సర చందా	13	00
అర్ధ సంవత్సరచందా	6	50
విడి ప్రతి		25
భారతి (మాసపత్రిక)		
సంవత్సర చందా	12	00
అర్ధ సంవత్సర చందా		00
విడి ప్రతి	1	00

మేనేజర్, ఆంధ్రపత్రిక.

హస్త సాముద్రికము

మీ హస్తమును ముద్రవేసి పంపిన మీజీవితము వ్రాసిపంపబడును. సుమారువయస్సు తెలుపవలయును. M.O. ద్వారా రు. 5 పంపవలెను. మీ హస్తముద్రకొటుకలో వేయవలెను. కరేటి సుందరరామరెడ్డి, యల్లయపాళెం (P.O.) నెల్లూరు జిల్లా.

హక్కుల వేలము అమ్మకము

లూరల్ అండ్ హార్డీ నటించిన "హెల్ప్ మేట్స్" చిత్రం. ఆంధ్రప్రదేశ్, మైసూరు స్టేట్, తమిళనాడు, కేరళ రాష్ట్రములకు.

వివరములకు:

Abdu & Co, (Films section)
No. 1 Third Cross Koad,
Kasturibai Nagar, Madras-20.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు కలప వేలము నోటీసు

1,50,000 ఘ. అ॥ టేకు, బిటి, హల్దాన్ని, నంది, నుద్ది, రంపపు కోత ముక్కలు—అనేక పరిమాణములలోని విన్ని, అనేక రకముల అడవి కలప యున్ను, బహిరంగ వేలములో విక్రయింపబడును. పై వేలము 1957 యేప్రిల్ 9 వ తేదీ మంగళవారం, ఉ॥ 10 గం॥లకు, హున్సూరు, నందలి హార్డు కలప డిపోవద్ద ప్రారంభించి, మరుసటి దినములలో కూడా జరుపబడును. వేలము మరతులు రేంజ ఆఫీసరు, హార్డు టింబరు డిపో, హున్సూరు, తోట, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, దక్షిణ హార్డు, మర్కారా వార్లనుండి పొందవచ్చును.

మార్కెల్ డి' సౌజా,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
సౌత్ హార్డు డివిజన్.





సాలిడ్ లేక స్ట్రేండెడ్ చేర్ రాగి కండక్టర్లు, అల్యూమినియం కండక్టర్లు (ఎ. సి. ఎస్. ఆర్. & యస్), ఎనామిల్డ్ వైర్స్, ఎన్నీల్డు టాపర్ టైప్ వైండింగ్ & ఫ్యూజ్ వైర్స్. ఎ. ఆర్. ఇన్సులేటెడ్ కేబిల్స్ ఫ్లెక్సిబుల్స్, టి. ఆర్. ఎస్. కేబుల్స్, లెడ్ షీత్డ్ కేబుల్స్ నిక్కో వారు చేయుచున్నారు.

INDIA'S OWN
INDIA'S BEST

ది నేషనల్ ఇన్స్యులేటెడ్ కేబిల్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
స్టీఫన్ హౌస్, దల్‌హౌసీ స్క్వేర్,
కలకత్తా-1.

రేపల్లె తాలూకాలో ఒక వ్యక్తి ఉపవాసం

హైదరాబాదు, మార్చి 23: రేపల్లె తాలూకాలో ఒక వ్యక్తి ప్రారంభించిన ఉపవాసంవల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించడానికి సభా కార్యక్రమాన్ని వాయిదా వేయగోరుతూ వచ్చిన విరామ ప్రతిపాదనను నేడు శాసనసభలో సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నిరాకరించారు.

గత ఆగస్టు నెలలో తుపానువల్ల రేపల్లె ప్రాంతంలో నష్టపడిన వేలకొలది యకరాల భూమినురించి ప్రభుత్వం ఎల్లాంటి చర్యా తీసుకోలేదని తీర్మానాన్ని తెచ్చిన శ్రీ పై. చన్నయ్య తెలియజేశారు.

అయినదానికీ కానిదానికీ ప్రారంభమయ్యే ఉపాసాలనుగూర్చి చర్చించాలంటే రోజూ సభను వాయిదా వేయవలసివుంటుందని చెప్పి ముఖ్యమంత్రి ప్రతిపాదనను ప్రతిఘటించారు.

సభాపతి ఉపవాసం చేస్తున్నవారి పేరు గాని ఎన్నాళ్ళనుంచి చేస్తున్నది గాని తెల్పకుండా ప్రతిపాదనను నిరాకరించారు.

రంగా కంచువిగ్రహ ప్రతిష్టాపన

విజయవాడ, మార్చి 22: శ్రీ రంగా కంచు విగ్రహ ప్రతిష్టాపన సంఘం విజయవాడ రాష్ట్రీకిసాన్ సమ్మేళనం కార్యాలయ భవనంలో మార్చి 31 వ తేదిని సమావేశమై విగ్రహ ప్రతిష్టాపనకు తేదీ, కార్యక్రమం నిర్ణయిస్తుందని సంయుక్త కార్యదర్శి శ్రీ గొర్రెపాటి - వెంకటసుబ్బయ్య తెలియపరచుతున్నారు.

మద్రాసు, మార్చి 23: హిందూ పత్రిక సహాయసంపాదకుడు శ్రీ యస్. ఎ. గోవిందరాజన్ దక్షిణభారతపత్రికా రచయితల సమాఖ్యకు రెండవతూరి అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఈ సంఘం వార్షిక సమావేశం ఏప్రిల్ 27,28 వ తేదీలలో జరుగుతుంది. మద్రాసువిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ ఏ. లక్ష్మణ స్వామి మొదలియార్ మహాసభ ప్రారంభోత్సవం జరుపుతారు.

ద్రాక్షారామ మునిసిపాలిటీ

1920 సం॥ రపు మద్రాసు జిల్లా మునిసిపాలిటీ ఆక్టు సెక్షను 78 క్రింద జారీచేయబడిన నోటీసు:

ది 14-3-1957 సం॥ తేదీన సెం 33 రు గల స్పెషల్ ఆఫీసరుగారి తీర్మానము:

1920 సం॥రపు మునిసిపాలిటీల ఆక్టు శెక్షన్ 368 క్రింద నియమింపబడ్డ ద్రాక్షారామ మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరుగారు, శెక్షన్ 368 (3) ద్వారా సంక్రమించిన అధికారములను చలాయించుచూ, ద్రాక్షారామ మునిసిపాలిటీలో ప్రాథమిక విద్యాపన్ను 1920-శెక్షన్ 35 క్రింద విద్యపన్ను (Education Tax) ఆస్తిపన్ను మీద ప్రతి అర్ధ సం॥నకు 14 2/7% చొప్పున ది 1-4-1957 తారీఖునుండి విధించబడి, వసూలు చేయబడునని తీర్మానించినట్లు యిందు మూలముగా తెలియజేయడమైనది.

యీ నోటీసు ప్రచురించబడిన తేదీ లగాయతు నెలలోగా వచ్చిన ఆక్షేపణలు స్పెషల్ ఆఫీసరుగారిచే విచారణ చేయబడును.

(సం) రాజనాల రామానుజులనాయుడు,
స్పెషల్ ఆఫీసరు.
ద్రాక్షారామ. ది. 14-3-1957.

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంటు చిట్ టెండరు నోటీసు

(1) ఈ దిగువ నుదహరించిన పనికి, ఆంధ్రప్రదేశ్ హైవేసు ఛీఫ్ యింజనీయరు వారిచే, హైదరాబాదులో వారి ఆఫీసువద్ద 5-6-57 వ తేదీ యిండియన్ స్టాండర్డు టైముకు సరియగు మధ్యాహ్నము 3 గంటల వరకు శీలువేసిన టెండరు తీసుకొనబడును.

పని వివరములు:- (7 నెం. జాతీయ రహదారిమీద) కర్నూలు, హైదరాబాదు, రంగాపూర్ వద్ద కృష్ణానదిమీద ఆర్. సి. సి. ఆర్చిబ్రిడ్జి 60 అడుగుల వెడల్పుగల 45 ఖానాలు గల బ్రిడ్జిని నిర్మించుట.

కంట్రాక్టు వివరము:- లంప్ సమ్ కాంట్రాక్టు.

ధరావతు మొత్తము. రూ. 77000-

డెబ్బది ఏడువేలు మాత్రము.

(2) ఆల్టర్ నేటివ్ డిజైనుకు కూడా టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అదేరోజున I. S. T. సరియగు గం. 3 ని. 15 లకు కంట్రాక్టరులయొక్క గాని వారి ఆమోదింపబడిన ప్రతినిధుల సమక్షమున గాని తెరువబడును.

(8) పై పనికి కావలసిన టెండరు ఫారములు వగైరా, సేల్సుటాక్సుతో సహా రూ. 50-12-6 లు చెల్లించి ఛీఫ్ యింజనీయరువారి ఆఫీసునుండి 2-4-57 వ తేదీ లగాయతు ఆఫీసు పనిచేయు రోజులలో పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు బ్రెజరీలలో గాని బ్యాంకులలో గాని ఎక్కౌంటు హెడ్ XXXIX సివిల్ వర్కు హైవేస్ డిపార్టుమెంటు-యస్-మిసిలేనియస్ II అదర్ రెవిన్యూ రిసిప్ట్స్ క్రింద జమకట్టవలెను. ఆమోదింపబడిన ఏ బ్యాంకుల మీద సైనను యివ్వబడిన క్రాసుచేసిన బ్యాంకు డ్రాఫ్టులకూడా అంగీకరింపబడును.

(సం) యస్. గురాని,
ఛీఫ్ యింజనీయర్ హైవేస్
ఆంధ్ర ప్రదేశ్.

రాష్ట్ర వార్తలు

విశాఖపట్టణం

జిల్లాలోని వాడబలిజ కులస్తులు ఇటీవల ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకుని దిగువ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ యు తులు పి. అప్పన్న (అధ్యక్షుడు) ఎస్. సూర్యనారాయణ (ఉపాధ్యక్షుడు), వి. చిన్నయ్య (కార్యదర్శి), పి. కృష్ణమూర్తి (సహాయ కార్యదర్శి) కె. అప్పలస్వామి (కోశాధికారి) మరో ఏడుగురు సభ్యులు.

గుంటూరు

నరసారావుపేట తాలూకా సింగిస్కాట్ పేట గ్రామంలోని శ్రీ వెన్నముద్దల గోపాలకృష్ణమూర్తి స్వామివారి ఆలయంలో మార్చి 17 వ తేదీ రాత్రి ఒంగోలు మండలం భక్తి ప్రచారకులు శ్రీ జి. సత్యనారాయణమూర్తి భక్తిని గురించి ఉపన్యసించారు. ఆయన తాము రచించిన 'భక్తి ప్రచార్' అను గ్రంథాన్ని స్వామివారికి అంకితం చేశారు.

విజయవాడ

జగద్గురు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వాములవారు పీఠం అధిష్ఠించి 50 సంవత్సరాలు కావడం పురస్కరించుకుని శ్రీ స్వాములవారి భక్తజనులు మార్చి 20 వ తేదీని స్వర్ణోత్సవం జరిపారు. త్రిలింగ విద్యాపీఠభవనంలో నాటి సాయంకాలం బహిరంగ సభ జరిగినది. శ్రీ ములుకుట్ల లక్ష్మీనరసింహావధాని అధ్యక్షతన వహించారు. శ్రీ జటావల్లభుల పురుషోత్తం, శ్రీ చుండూరి వెంకటరెడ్డి, శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి జగద్గురువుల ఆరూఢ జీవితగురించి లోకకళ్యాణానికి వారు చేస్తున్న కృషి గురించి ప్రసంగించారు. శ్రీ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు, శ్రీ కామకోటి పీఠాస్థానపండితులు అయిన శ్రీ ఉట్రవడియం కృష్ణశాస్త్రి శ్రీ స్వాములవారిని గురించి తాము రచించిన శ్లోకాలు పఠించారు.

నెల్లూరు

శ్రీ అప్పల ఆంజనేయులు గృహంలో 16 వ తేదీన కీ॥ శే॥ పాటి శ్రీరాములు జయంత్యుత్సవం జరిగింది. అనాథలకు, వికలాంగులకు అల్పాహారాలు, పాలు, మందులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమ నిర్వహణలో కొందరు పురప్రముఖులు కూడా పాల్గొన్నారు.

చిత్తూరు

దివ్యజ్ఞాన సమాజ మందిరంలో 18 వ తేదీన ప్రభుత్వ న్యాయవాది శ్రీ రాఘవన్ అధ్యక్షతను ఒక సభ జరిగింది. శ్రీ రోహిత్ మెహతా, శ్రీమతి జేవి మెహతా 'ఆధునిక ఆదర్శములు-జీవిత రహస్యం' అనే విషయం మీద ప్రసంగించారు. సభాధ్యక్షుడు వందన సమర్పణం చేశారు.

* * *

కర్నూలు ఉన్నత పాఠశాలలోను, బోర్డు ఉన్నత పాఠశాలలోను ఇటీవల స్కూలు ఫైనల్ విద్యార్థులకు దిగువ తరగతి విద్యార్థులు వీడ్కోలు చెప్పారు.

సభలకు విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి. ఎస్. రెడ్డి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర అధ్యాపకుడు శ్రీ కె. పంపాపతిరావు అధ్యక్షత వహించి విద్యార్థుల కర్తవ్యాలను బోధించారు.

రాయచోటి

ప్రాతిపదిక శిక్షణ పాఠశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం 17 వ తేదీన ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. జె. సుందరరాజు అధ్యక్షతను జరిగింది. తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి ప్రాతిపదిక విద్యా ప్రాముఖ్యాన్ని వివరించారు. విద్యార్థి వసతి గృహ నిర్వహణాధికారి శ్రీ సి. హెచ్. మూణికృష్ణలరావు ఉపాధ్యాయులకు ప్రభుత్వం త్వరలోనే జీతాలు పెంచగలదన్నారు. శ్రీ ఎస్. గురుమూర్తి వందన సమర్పణం చేశారు.

పెదపల్లి

ఆధ్యాత్మిక ప్రచార సంఘ అధ్వర్యాన ఇటీవల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కంఠశివాచార్య జయంత్యుత్సవం జరిగింది. సభకు శ్రీ పురాణ పండరామమూర్తి అధ్యక్షత వహించి శ్రీకంఠశివాచార్యుని చరిత్రను వివరించారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ ఇలపర్తి వెంకటరత్నం వందన సమర్పణం చేశారు.

ఒంగోలు

ఒంగోలు నియోజక వర్గంనుంచి లోకసభకు ఎన్నికైన శ్రీ రొండా నారపరెడ్డి గౌరవార్థం పట్టణ కాంగ్రెసు సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ చావలి కోటయ్య నిన్న విందుచేశారు. పలువురు పురప్రముఖులు హాజరైనారు.

* * *

ఇక్కడికి సమీపంగా ఉన్న మర్రిపాడు గ్రామంలో బోర్డు ఉన్నతపాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ సంఘానికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి డాక్టర్ బి. జనాభారావు మార్చి 19 వ తేదిని ప్రారంభోత్సవం జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీ జి. ఎస్. శ్రీరాములు వందన సమర్పణ చేశారు.

గంగలకుర్రు

గంగలకుర్రు గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడుగా శ్రీ గూడాల నాగన్న ఎన్నికైనారు.

కార్మిక శాఖద్వారా తగాదా పరిష్కారం

గోదావరి పొగాకు కార్మికుల వినతి

రాజమండ్రి, మార్చి 18: గోదావరి జాతీయ పొగాకు కార్మిక సంఘ మహాసభ యీ నెల 16వ ఒక్కవోలులో శ్రీ దుర్గేమపూడి సత్యనారాయణచౌదరి అధ్యక్షతన జరిగింది. సభాధ్యక్షుడు ప్రారంభంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటం ఆవిష్కరించారు.

శ్రీ జి. యస్. బాలాజీదాసు సభను ప్రారంభిస్తూ 1952 నాటి కార్మికతగాదా తీర్పునుకూడా యజమానులు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి మాట్లాడుతూ బలీయమైన కార్మికసంఘం ఏర్పడాలని కోరారు.

ఇంతవరకువున్న రెండు కార్మిక సంఘాల విలీనాన్ని సభలో ఆమోదించారు. కార్మిక శాఖద్వారా తగాదాల పరిష్కారానికి అంగీకరించాలని యజమానులను కోరారు. బాకీ బోనసులు వెంటనే యివ్వాలని, గుంటూరులో జరిగిన నిర్ణయాల ప్రకారం సెలవులు అమలు జరపాలని కోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు బాలాజీదాసు, సత్యనారాయణచౌదరి, కె. యల్. నరసింహం, తాళ్లపూడి సుబ్బన్న, వేగంనూరన్నలతో రాయబారవర్గం ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గానికి దిగువ వారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు-శ్రీ ముల్లంగి గుస్నేశ్వరరావు, ఉపాధ్యక్షులు-లుంగాడాపు తుమ్మయ్య, తాళ్లపూడి నూరన్న, కార్యదర్శి-జి. యస్. బారాజీదాసు, సహాయ కార్యదర్శులు-రుద్దమవూడి సత్యనారాయణ చౌదరి, వంగం సుబ్బన్న. కోశాధిపతి- శ్రీ బూడి రాములు. సభ్యులు-శ్రీమతి నాగిరెడ్డి బూరమ్మ, తాళ్లపూడి మారయ్య, కిల్లాడి సాంబమూర్తి, పెరమర్ల కోటయ్య, కొమారపు వెంకటరత్నం, ఇప్పర్తి వెంకన్న, తనికెళ్ళ నారాయణమూర్తి, కడియాల పద్దయ్య, గోలి లక్ష్మణరావు, కాళ్ళ శంకరం గారలు.

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

తెనాలి మార్చి 20: జిల్లా కాంగ్రెసు కార్యవర్గం 18: వ తేదిన సమావేశమై అధ్యక్షుడు శ్రీ వెనిగళ్లి సత్యనారాయణరావు ఎన్నికల సమీక్షను తయారు చేసేందుకు అధికారం ఇచ్చింది.

సమావేవానికి శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. ఆంధ్ర జిల్లాలలోని ప్రజలలో కోసభకు కాంగ్రెసు అభ్యర్థులనే విశేషంగా గెలిపించినందుకు సమావేశం వారినీ, కాంగ్రెసు ప్రచారం నిర్వహించి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజును, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని అభినందించింది.

అవిభక్త మద్రాసు రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా మరణానికి సంతాపం ప్రకటిస్తూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మదరాసు వార్తలు

మదరాసు, మార్చి 23: మదరాసు ప్రభుత్వం అశోకవిహార్ నిర్వహణకు 1956 లో అయిన ఖర్చుక్రింద కార్పరేషన్‌కు రు 10 వేలువిరాళం మంజూరు చేసింది.

* * *

మహాజనసభ కార్యవర్గం ఉపాధ్యక్షుడు శ్రీ పి. యం. గరుడపతినాయగర్ అధ్యక్షతను సమావేశమై శ్రీయుతులు బి. జి. ఖేర్, పూసపాటి కుమారస్వామి రాజా, మట్టపర్తి వెంకట్రామయ్యర్, టి. జె. ఆర్. గోపాల్ అకాలమరణమునకు సంతాపము ప్రకటిస్తూ తీర్మానించారు.

* * *

మదరాసు హైకోర్టు సంఘం 1957-58 సంవత్సరానికి ఈక్రింది వారిని కార్యనిర్వాహకులుగ ఎన్నుకుంది. అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. గజేంద్రనాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కందస్వామి, శ్రీ హెచ్. నీలకంఠం. కార్యదర్శి. శ్రీ ఎస్. కనకస్, కోశాధిపతి: యం. రాజా.

* * *

ప్రస్తుతం ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న ఇంటి అద్దె అలవెన్సును ఏప్రియల్ 1 నుంచి మరొక సంవత్సరం పాటు ఇవ్వటానికి ప్రభుత్వం అంగీకరించింది.

* * *

పడిబోట్ల వర్తా గానుగప్రదర్శన కేంద్రాల ఏర్పాటును మదరాసు ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి కేంద్రానికి పెట్టుబడికి రు 4 వేలు సాలీనా రు 5260 లు ఖర్చు అవుతుంది. ఈపథకమునకు అఖిల భారత ఖాదీ గ్రామోద్యోగ బోర్డు రు 40 వేలు ఋణముగానూ, రు 55 వేలు విరాళముగను మంజూరుచేశారు. రు 1 లక్షా 76 వేల 6 వందలు పెట్టుబడి సాలీనా రు 12 వేల డెప్రెక్షన్ ఖర్చుతో గానుగలను తయారుచేసే కేంద్రమును, కొత్తగా నూనె ఏర్పాటు చేయుటకు కూడ మదరాసు ప్రభుత్వం మంజూరుచేసింది.

భీమవరంలో అగ్నిమాపక కేంద్రం

పురపాలక అధ్యక్షునిచే ప్రారంభోత్సవం

భీమవరం, మార్చి 21: స్థానిక పురపాలక సంఘ కార్యాలయస్థావర ఆవరణంలో నెలకొల్పిన అగ్నిమాపక కేంద్రానికి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణం నిన్న ఉదయం ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు మునిసిపల్ కమిషనరు, నరసాపురం సబ్‌కలెక్టరు, ఇతర అధికారులు పురప్రముఖులు హాజరైనారు.

జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి అతిథులకు స్వాగతం ఇస్తూ, భీమవరంలో అగ్నిమాపక కేంద్రం నెలకొల్పడానికి నాలుగు సంవత్సరాలుగా జరిగిన కృషిని వివరించారు. ఈ కేంద్రంవల్ల ప్రయోజనం పొందవలసినదని నూచిస్తూ, ప్రజల సహకారాన్ని ఆయన అర్థించారు.

శాసనసభ్యుడు శ్రీ జి. జగన్నాధరాజు, శ్రీయుతులు వి. వి. అప్పయ్య, పి. జోగియ్య, అగ్నిమాపక కేంద్రం ఆవశ్యకత గురించి ప్రసంగించారు.

స్థానిక అగ్నిమాపక శాఖాధికారి శ్రీ ఎస్. ఎస్. రామయ్య వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

అచ్చమాంబ, వేదకుమారి గౌరలకు సన్మానం

హనుమాన్‌జంక్షన్, మార్చి 18: లోక్ సభకు ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థినులు శ్రీమతులు మోతే వేదకుమారి, అచ్చమాంబ, లకు నేటి సాయంత్రం సన్మానం చేశారు. శ్రీ మూల్పూరు రంగయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ లక్ష్మయ్య ప్రసంగిస్తూ ఎవరిని గెలిపించినా అందరు సహకరించాలని కోరారు. శ్రీమతి వేదకుమారి తమ కృతజ్ఞత నెల్లడించారు. శ్రీ పావులూరి రంగయ్య వందన మర్పించారు.

నందిగామలో

పట్టణ కాంగ్రెసు అధ్వర్యాన గొప్ప పూలేగింపు జరిగింది. శ్రీమతి అచ్చమాంబ తాలూకా కాంగ్రెసు కార్యాలయంపై పతాకప్రతిష్ఠ చేశారు. శ్రీయుతులు రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి, కొత్తూరు వెంకటేశ్వర్లు, బండి తిరుపతయ్య, సుంకర సుబ్బారావు, వేముల వెంకటశేషరావు, ప్రసంగించారు.

తాడేపల్లిగూడెంలో

శ్రీమతి వేదకుమారి గౌరవార్థం యీ నెల 19 న వాణిజ్యమండలి అధ్వర్యాన పూలేగింపు జరిగింది. రిక్రియేషన్‌క్లబ్ సత్కారసభ చేశారు.

శ్రీ పి. వి. జి. రాజుకు సన్మానం

విశాఖపట్టణం, మార్చి 21: విశాఖపట్టణం నియోజకవర్గంనుంచి లోక్ సభకు ఎన్నికైన ఆంధ్రసోషలిస్టునాయకుడు శ్రీ పి. వి. రాజును విశాఖపట్టణం ప్రజలు నిన్న సన్మానించారు. సన్మానసభకు శ్రీ పి. వి. జి. రాజుసతీమణి శ్రీమతి కనుమ్ గవపతిరాజు కూడ హాజరైనారు. నైజాం ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా వ్యవహరించిన నవాబ్ లియాకత్ ఖాన్, మాజీప్రధానన్యాయమూర్తి శ్రీ అబ్దుల్ హమీద్ ఖాన్ మున్నగువారు ఆయనను పూలమాలతో అలంకరించారు. పలువురు ఆయన సేవ కొనియాడుతూ ప్రసంగించారు. (స్వ. వి.)

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మకు సన్మానం

ఖమ్మం మెట్టు, మార్చి 20: ఖమ్మం నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మను పట్టణ కాంగ్రెసు సంఘంనిన్న సన్మానించినది. సన్మానసభకు ముందు ఆమెను పట్టణంలో ఊరేగించారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు నూతన వస్త్రాలు, ఖద్దరు మాలలు సమర్పించారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గెల్లా కేశవరావు, కార్యదర్శి శ్రీ పీర బెల్లి నరసింహారావు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గంగవరపు లక్ష్మీనారాయణ, శ్రీ చాదో వెంకటకోటయ్య ఆమెను అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తనకు జరిగిన సన్మానానికి తన విజయానికి తోడ్పడినవారికి కృతజ్ఞత తెలియపరచారు. [స్వ. వి.)

అరుణోదయ సంగీత నాట్యమండలి

విజయవాడ, మార్చి 21: అరుణోదయ సంగీత నాట్యమండలి కార్యనిర్వాహకవర్గం క్రిందటి శనివారం సమావేశమై మండలి వార్షికమహాసభ ఏప్రిల్ నెల ఆఖరి వారంలో రెండు రోజులపాటు జరపడానికి, అధ్యక్షత వహించడానికి మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. వి. రాజమన్నారును ఆహ్వానించడానికి తీర్మానించారు. కార్యవర్గ సమావేశానికి శ్రీ నదలవాడ పిచ్చయ్య అధ్యక్షత వహించారు. మహాసభ ప్రారంభించడానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని పాల్గొనడానికి సుంకులు శ్రీయుతులు ఎస్. కె. పి. సర్వోత్తమరావు, డి. సంజీవయ్యలను, శ్రీ అక్కినేని నాగేశ్వరరావును కూడా ఆహ్వానించడానికి కార్యవర్గం తీర్మానించింది.

గ్రంథాలయ శాఖల్ని రద్దుచేయాలంటే

రాష్ట్రసంఘ ఆమోదాన్ని విద్యామంత్రి పొందాలి

గ్రంథాలయ మహాసభ తీర్మానం

ఖమ్మం మెట్టు, మార్చి 20: స్థానిక గ్రంథాలయ శాఖలకు రాష్ట్ర గ్రంథాలయ సంఘం ఆమోదించిన పథకం అయవ్యయ పట్టీలకు లోబడి అమలు జరుగుతూ వచ్చినంలో పూర్తి అధికారాలుండాలనీ, యీశాఖలు తయారుచేసే ప్రణాళికలలో మార్పులుచేసేఅధికారం ఒక్క రాష్ట్ర సంఘానికే వుండాలని 30 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభలో తీర్మానించారు. గ్రంథాలయ శాఖలను రద్దుచేసే ముందు గానిపునర్నిర్మించే చేయుందు గాని రాష్ట్రగ్రంథాలయసంఘ ఆమోదాన్ని విద్యామంత్రి పొందాలని కోరారు.

గ్రంథాలయ పాలకవర్గ సమావేశానికి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు అధ్యక్షత వహించారు. మధ్యాహ్నం సర్వసభ జరిగింది. అనేక ముఖ్య విషయాలు చర్చించారు. ఇకనుంచి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘంగా వ్యవహరించాలని నిశ్చయించారు.

సాయంత్రం మహాసభ జరిగింది. శ్రీ నాగినేని వెంకయ్య అధ్యక్షత వహించారు. గ్రంథాలయ శాసనానికి సంబంధించిన ముఖ్య తీర్మానాన్ని శ్రీపాతూరి నాగభూషణం ప్రవేశపెట్టారు. రెండు ప్రాంతాల శాసనాలు సమన్వయంచేయనిదే చాలా సమస్య లుత్పన్నమవుతాయన్నారు.

రాష్ట్ర సంఘం సలహా సంఘంగా కాక గ్రంథాలయ శాఖల పథకాలను పరిశీలించి తగు నిర్ణయాలు చేసే అధికారం కలిగివుండాలని, ఆశాఖలను రద్దుపరచే అధికారం వుండాలని, గ్రంథాలయ శాఖకు ప్రత్యేకానుభవం గల ఒక నిర్వాహకునిని విడిగా ప్రభుత్వం నియమించాలని, సంటూరులో ఒక ప్రాంతీయ గ్రంథాలయం యేర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించారు. స్థానిక గ్రంథాలయ శాఖల నిర్మాణవిషయంలో ప్రభుత్వం నియమించిన ఇద్దరు, పురపాలక సంఘ ప్రతినిధి ఒకరు, జిల్లా పంచాయితీల ప్రతినిధులిద్దరు, జిల్లాబోర్డునుంచి ఒకరు, ఒక పౌర గ్రంథాలయ ప్రతినిధి, జిల్లా గ్రంథాలయ సంఘ ప్రతినిధులిద్దరు సభ్యులుగా తీసుకోవాలనివిజ్ఞప్తిచేశారు. గ్రంథాలయాల రిజిస్ట్రేషన్ రుసుమును పది రూపాయలుగా రాష్ట్ర మంతటికీ నిర్ణయించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య

గుంటూరు, మార్చి 20: ఆంధ్ర ఉపాధ్యాయ సమాఖ్య కార్యనిర్వాహకవర్గం గుంటూరు హిందూ కళాశాల ఉన్నత పాఠశాలలో 17 న శ్రీ ఎ. పూర్ణచంద్రరావు అధ్యక్షతను సమావేశమై, సవరణ చేసిన సమాఖ్య నిబంధనావళిని ఆమోదించారు. సవరణలను సరించి ఈ సమాఖ్య ఇకముందు 'ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య' అనే పేరుతో వుంటుంది. సమాఖ్యకు అనుబంధంగా వున్న ప్రతీజిల్లకు నలుగురు ప్రతినిధులు చొప్పున, అనుబంధ సంఘాలకు ఒకొక్క ప్రతినిధి, ప్రతి వాలుగుమంది సభ్యులకు ఒక ప్రతినిధి మండలిలో ఉంటారు. ఈమండలి ప్రతి ఏడాది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకుంటుంది.

ఉపాధ్యాయుల కోరికలు రాష్ట్ర శాసనసభ్యులకు నివేదించి వాటిని ప్రభుత్వం తీర్చేటట్లు చేయడంలో తోడ్పడుమని అభ్యర్థించడానికి కార్యనిర్వాహక వర్గం తీర్మానించారు.

సమాఖ్య వార్షిక మహాసభ మేనెల 3, 4 తేదీలలో కడపలో జరపడానికి ఒక కార్యక్రమం కూడా కార్యవర్గం ఆమోదించారు. స్వ. వి.

కాకినాడ మార్కెట్టు ఆసీలు వసూలు వేలం

కాకినాడ మార్చి 20: మార్కెట్టు ఆసీలు హక్కు వేలంలో పురపాలక సంఘానికి నిలుటికంటే ఈ సంవత్సరం ఎక్కువ ఆదాయం లభించింది. గత సంవత్సరం ఈ పద్దున పురపాలక సంఘానికి రు 90025 రాగా ఈ సంవత్సరం రు 1,33,0 75 వచ్చింది.

పాటను శ్రీ ఎస్. అప్పారావుకు ఖాయ పరిచారు. బస్సులు ఆగే ప్రత

స్వీడన్ ప్రధాని ప్రకటనపై ఢిల్లీకి సంజాయిషీ

ఆయన అనని మాటలు ప్రచురణ అయినాయని రాయబారి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22: ఢిల్లీలో స్వీడన్ రాయబారి శ్రీమతి ఆల్వామిర్డాల్ నేడు విదేశాంగశాఖకు వెళ్ళి కామన్వెల్త్ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌ని కలుసుకొని, కాశ్మీర్‌ను గురించి తమదేశం ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రులు చేసిన ప్రకటనలలో వున్న అంశాలను గురించి మాట్లాడి, అంశాలు సరిగా ప్రకటితం కాలేదని, తప్పుగా ప్రకటితం అయినాయని, చెప్పినట్లు తెలుస్తున్నది.

స్వీడన్ నుంచి ఈ విడుకు ఆ ప్రకటలలో ప్రకటితం అయిన తప్పులను గురించి కేబుల్ వచ్చింది. అందులో ఇట్లావుంది: స్వీడన్ ప్రధాని అన్న మాటలు రాయిటర్ వార్తా సంస్థ పంపించినట్లు ఇట్లావున్నాయి: "భారత దేశం పట్టుదలతో ఈ జనవాక్యం మాన్నీ ప్రతిఘటిస్తున్నది." స్వీడన్ ప్రధాన మంత్రి అట్లా అనలేదని, పత్రికలలోకి వచ్చిన ఆ వార్త తప్పని శ్రీమతి రాయబారి నేడు భారత విదేశాంగశాఖకు తెలియజేసింది.

దీన్ని గూర్చి రాయిటర్ వార్తాసంస్థ ప్రతినిధి ఇట్లా వుంది: స్టాక్‌హోంలో రాయిటర్ విలేఖరి ఇట్లా తెలియజేస్తున్నాడు: ఎప్పుడు ఇస్తున్నట్లుగానే, ఈ ప్రధాన మంత్రి ప్రసంగ పాఠాన్ని ఆంగ్లానువాద వార్తా సంస్థలకు, పత్రికా విలేఖరులకు ఇచ్చారు. మరి ఆయన ఆ ప్రసంగ పాఠాన్ని మార్చి పార్లమెంటు ముందు సమర్పించడానికి ఇక్కడ వీలు ఏమీ కల్పించడం లేదు. చాలా కాలంగా అవరణలో వున్నట్లే, ఇప్పుడు గూడా మనుగుగా, ఆ ప్రసంగపాఠాలను గురించి చెప్పారు. స్వీడన్ విదేశాంగశాఖ తమ కార్యాలయం, ఇంగ్లీషులోను దాని తర్జుమాగూడా ప్రకటించారు.

"ఇప్పుడు ఆ ప్రకటనలో తప్పు వున్నట్లు భారతదేశంనుంచి వచ్చిన వార్తలు; అక్కడ ఏమీ తెలియడం లేదు. స్వీడన్ ప్రధాన మంత్రి అచ్చుకొట్టిన పాఠాన్ని తప్పించి చదివినట్లు భారతదేశంనుంచి వార్త రాగానే, ఆ ప్రకటన పాఠం ఇంకో ప్రతిని ఇప్పించవలసిందిగా అభ్యర్థించాము. ఆ ప్రతిలో "పట్టుదలతో" అటువంటి పరిష్కార మార్గాన్ని తిరస్కరించింది" అన్న మాటలను పెన్సిలుతో కొట్టివేశారు. ఈ కొట్టివేసిన మాటల సంగతే, ఢిల్లీలోని స్వీడన్ రాయబారిమాట్లాడి వుంటుంది."

ఆంధ్రలో కాంగ్రెస్ విజయం

ఓటర్లకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని అభినందన

న్యూఢిల్లీ, మార్చి 22: ఆంధ్ర ప్రాంతానికి కేటాయించిన మొత్తం 28 లోక్‌సభ స్థానాల్లో 24 స్థానాలు కాంగ్రెస్‌నే గెలిపించినందుకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, ఆంధ్ర ప్రజలనుఅభినందించారు.

1952 ఎన్నికల్లో నూటికి 22 వంతులు మాత్రమే కాంగ్రెస్‌కు విజయం లభించగా యీ ఎన్నికల్లో 86 వంతుల స్థానాలు కాంగ్రెస్ వశమైనాయని వీరన్నారు.

ఈ విజయం ఆంధ్ర ప్రజలకు నిజంగా గర్వకారణమని, శ్రీ రాజు చెప్పారు.

శ్రీ నెహ్రూ గత ఫిబ్రవరి 22 న విజయవాడలో ప్రసంగిస్తూ, ఆంధ్రులలో తమకు అంచలి విశ్వాసం వున్నట్లు తెలియజేశారనీ ప్రధాని అభిప్రాయానికి అనుగుణంగానే ఆంధ్ర ప్రజలు వ్యవహరించారనీ శ్రీ సత్యనారాయణ రాజు చెప్పారు.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు వి. వి. గిరి, యమ్. వి. కృష్ణరావు, యమ్. బాపినీడు పి. లక్ష్మయ్య గార్లకు యీ ఎన్నికల్లో ఓటమి సంభవించినందుకు శ్రీ రాజు సంతాపం ప్రకటించారు.

కేరళలో కమ్యూనిస్టుల విజయం

బ్రిటిష్ స్టాలినిస్టుల అభినందన

న్యూఢిల్లీ, మార్చి 23: కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టుపక్షం సాధించిన విజయానికి బ్రిటిషు కమ్యూనిస్టుపక్షం అభినందన సందేశం పంపింది.

ఎన్నికలలో సాధించిన అభ్యుదయానికి అభినందిస్తూ, భారతదేశ అభ్యుదయ పాత్రను శక్తివంతం చేయడంలోను, ప్రపంచ శాంతిస్థాపనలోను భారత కమ్యూనిస్టులు ముందడుగు వేయగలరని విశ్వసిస్తున్నామని ఈ సందేశంలో పేర్కొన్నారు.

గాజా ఇజ్రేల్ సరిహద్దులు

సమితి దళం ప్రయాణం

కైరో, మార్చి 22: గాజా నగరంలో ఇంతవరకూ ఉన్న జెనిస్, నార్వీజియన్ పటాలం నగరంనుంచి తరలి ఇజ్రేల్ సరిహద్దుసమీపంలోకి వెళ్ళింది. వీనిస్థానే బెల్జియన్ పటాలం గాజా నగరం చేరింది. కొందరు బెల్జియన్ సైనికులు రఫా, అరీష్ పట్టణాలకు వెళ్లారు.

యుద్ధ విరామ పరిహద్దు పై ఇజ్రేల్ వైపున కూడా సమితి సైన్యాన్ని చేర్చాలని ఈజిప్టు చేస్తున్న వాదాన్ని అమెరికా బలపరిచింది. కాని ఈ విషయంలో ఇజ్రేల్ అటూ యిటూ ఏమీ చెప్పలేదు. సమితి సైన్యాన్ని తమ ప్రాంతంలోకి రానివ్వడానికి ఇజ్రేల్ నిరాకరిస్తే ఏం చెయ్యాలో తెలియదు. ఇజ్రేల్ వైపున కూడా ఉంచితేనే ఈజిప్టు వైపున కూడా సమితిసైన్యాన్ని కైరో ఉండనిస్తుంది. ఈ విషమ సమస్యను సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ కైరోలో చర్చిస్తారు.

శ్రీ హామర్షెల్డ్ ఇవాళ సమితి సైనికాధికారి శ్రీ బర్న్స్‌తో కలిసి ఈజిప్టు విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ ఫౌజీ సమూలోచనలు సాగించారు. రేపు మళ్లీ శ్రీ నాసర్‌తో చర్చలు జరుపుతారు.

గాజానుగురించి కొన్ని ఆచరణ యోగ్యమైన సూచనలు చేసినట్లు వానికి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డలెస్ వారి అభిప్రాయం తెలపినట్లు, ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీమతి గోల్డామీర్ న్యూయార్కునుంచి స్వదేశం చేరగానే విలేఖరులతో అన్నారు.

ఈజిప్టు ఇంకా ఇజ్రేల్‌తో యుద్ధస్థితిలో ఉన్నట్లే పరిగణిస్తున్నదా అనే ప్రశ్నకు శ్రీ నాసర్‌ను అడిగి వారి జవాబు ఇజ్రేల్‌కు తెలియపరచగలమని శ్రీ హామర్షెల్డ్ తమకు వాగ్దానం ఇచ్చారనికూడా శ్రీమతి గోల్డా మీర్ తెలియచేశారు.

శ్రీ లంకతో సాన్నిహిత్యం

న్యూఢిల్లీ, మార్చి 21: శ్రీ లంకతో శ్రీ బండారనాయకే ప్రధానమంత్రి అయిన దగ్గరనుంచి శ్రీ లంక భారత సంబంధాలు చాలాబాగుపడ్డాయి. రెండుదేశాల మధ్య సాన్నిహిత్యం అధికమైంది. పశ్చిమ ఆసియా ఆగ్నేయ ఆసియా రాజ్యాలతో సంబంధాలుగూడా సన్నిహితం అయినాయి. సిరియాలో సౌది అరేబియాలో లెగేషన్‌లను రాయబారి హోదాకు పెంచారు. ఇప్పుడు మనదేశం 31 దేశాలలో రాయబారులను, 5 దేశాలలో హైకమిషనర్‌లను 13 దేశాలలో లెగేట్లను, వేసివుంది. గ్రీసులో ఒక రాయబారిని, క్యూబాలో ఒక లెగేట్‌ను నియమించడానికి ఒప్పందాలు కుదిరాయి. ఈ విషయాలను భారత విదేశాంగశాఖ తమ నివేదికలలో పేర్కొన్నారు.

1956-57 లో విదేశాంగశాఖ క్రింద 16 కోట్ల 87 లక్షల 68 వేలు ఖర్చయినాయి.

పాక్ అధ్యక్షునికి రాష్ట్రపతి శుభాకాంక్ష

న్యూఢిల్లీ, మార్చి 23: పాకిస్తాన్ ప్రథమ రిపబ్లిక్ వార్షికదినోత్సవాలకు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ మీర్జాకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షల సందేశాలు పంపారు. పాకిస్తాన్ ప్రజలు శ్రేయస్సును, అభివృద్ధినీ భారతి ప్రజలు, ప్రభుత్వము ఆకాంక్షిస్తున్నారని ఇందులో పేర్కొన్నారు.

2 వేల ఆరోగ్య కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 22: దేశంలోని వివిధ జాతీయ వికాస కేంద్రాలలోను ద్వితీయ ప్రణాళికా కాలంలో సుమారు రెండువేల ఆరోగ్యకేంద్రాలను నెలకొల్పుతారని కేంద్ర ఆరోగ్య శాఖ 1956-57 వార్షిక నివేదికవల్ల తెలుస్తోంది. దేశంలోని జాతీయవికాస కేంద్రాలలో ద్వితీయ ప్రణాళికాలంలో మరో వేయి కేంద్రాలను కూడా నెలకొల్పుతారు.

మాయ పిట్టుదొరం దిగుమతికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 22: వచ్చేజూన్ వరకూ ఇతరదేశాలనుండి కృత్రిమపిట్టుగారం దిగుమతిచేసికొనడానికి అనుమతి పత్రాలనీయాలని భారతప్రభుత్వం నిశ్చయించిందని ఈసంవత్సరం అర్థభాగానికి సంబంధించిన ప్రభుత్వవిధానంలో పేర్కొన్నారు. క్రిందటి సంవత్సరం డిశెంబరు నెలాఖరువరకూ కృత్రిమపట్టులో తయారైన మేలైన పట్టు మొదలైన వస్తువులను భారతదేశం ఎగుమతిచేసింది.

భషానీ రాజీనామాపై అవామీ కార్యవర్గచర్చ

మే 2 నుండి భషానీ నిరాహారదీక్ష

ఢాకా, మార్చి 22: అవామీలీగ్ అధ్యక్షుపదవికి శ్రీ మౌలానా భషానీ ఇచ్చిన రాజీనామాను పరిశీలించే నిమిత్తం అవామీలీగ్ కార్యవర్గం ఈనెల 29 న ఇక్కడ సమావేశం కానుంది. శ్రీ భషానీ రాజీనామాను కార్యవర్గం ఆమోదిస్తే, తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి అతావూర రహమాన్‌ఖాన్‌గాని, కేంద్రప్రభుత్వంలోని వాణిజ్య కాఖా మంత్రి అబ్దుల్ మన్సూర్ అహమ్మద్‌గాని నూతన అధ్యక్షులుగా ఎన్నికకావచ్చునని తెలుస్తోంది.

పాకిస్తాన్‌లోని ఆహార ఉపద్రవ పరిస్థితి కారణంగా మే నెల 2 వ తేదీ నుంచి నిరాహారదీక్షకు పూనుకుంటున్నానని శ్రీ భషానీ తెలిపారు.

అవామీలీగ్ కార్యవర్గం సమావేశంలో, జాతీయ శాసనసభలోని అవామీలీగ్ నాయకుడు శ్రీ సురావర్దీ కూడా పాల్గొంటారు. అధ్యక్షపదవికి రాజీనామా ఈయమని శ్రీ భషానీని కొంతమంది వత్తిడిచేశారనికూడా తెలుస్తోంది.

కాని, ఇంతరుల జోక్యంవల్ల తాము రాజీనామా ఈయలేదని శ్రీ భషానీ ప్రకటించారు.

కాటక పరిస్థితులపై భషానీ నిరాహారదీక్ష

ప్రధాని సురావర్దీకి, తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి రహమాన్‌ఖాన్‌కూ దేశంలోని కాటకపరిస్థితిపై తంతి వార్తలు పంపాననీ, ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే, మే రెండవ తేదీనుంచి నిరాహారదీక్షకు పూనుకొంటున్నాననీ శ్రీ భషానీ ప్రకటించారు. క్రిందటి సంవత్సరం ఇదే సమస్యపై ఇదే రోజునుండి ఈయన 16 రోజులపాటు నిరాహారదీక్ష పూనారు. ఐతే, ఆ సమయంలో శ్రీ సురావర్దీ ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నారు.

పశ్చిమ పాక్ గవర్నర్‌కు కూడా ఉద్వాసన

కేంద్రంలోని రిపబ్లికన్ నాయకులలో కలిగిన విభేదాల కారణంగా పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ పదవినుండి శ్రీ గుల్మానీని తొలగించవచ్చునని తెలుస్తోంది. పశ్చిమ పాకిస్తాన్ పరిస్థితిపై చర్చించేందుకు ఇది వరలో సరిహద్దు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించినఖాన్ అబ్దుర్ ఖయూంఖాన్‌ను మరో కొంతమంది రిపబ్లికన్ నాయకులను పాకిస్తాన్ మంత్రివర్గం ఆహ్వానించ వచ్చునని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితిపై పాకిస్తాన్ మంత్రివర్గం ఈ రోజుకూడా చర్చించింది. కాని నిర్ణయం ఏమీ తీసికోలేదు.

పాక్‌లో ఇస్లాంఇంజక్షన్లు

ఇస్లాంమత ధర్మాలను శాసన రూపంగా రూపొందించేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం ఒక న్యాయ విచారణ సంఘాన్ని నియమించింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ షరీఫ్ ఈ సంఘ అధ్యక్షులుగా ఉంటారు. ఇస్లాంమతాన్ని శాసనరూపం చేయడంలో కేంద్ర, రాష్ట్ర శాసన సభలకు ఈ సంఘం మార్గం చూపుతుందట. వీరు ఐదుసంవత్సరాలలో నివేదిక ఈయాలని కూడా పేర్కొన్నారు.

ఆంధ్రలో హిందీ అభివృద్ధికి రు 18 వేల విరాళం

న్యూఢిల్లీ, మార్చి 22: హిందీ భాషేతరరాష్ట్రాలలో హిందీ అభివృద్ధికొరకు వర్తమాన ఆర్థిక సంవత్సరానికి 39,895 రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో 17,800 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు ఒరిస్సాకు 8762, త్రిపురాకు 3,525 బొంబాయికి 8,978 మైసూరుకు ఆరువేల రూపాయలు ప్రత్యేకించారు. ఈ సొమ్ముతో ఈ విదురాష్ట్రాలలోను మొత్తం 190 మంది ఉపాధ్యాయులను నెలకొల్పుతారు.

హిందీభాషేతర రాష్ట్రాలలో హిందీ ఉపాధ్యాయుల జీతాలలో నూటికి 66 వంతులను, హిందీభాషేతర కేంద్రపాలిత ప్రాంతాలలో నూటికి నూరుపాళ్ళు ఖర్చును కేంద్రంభరిస్తుంది.

బ్రిటన్‌లో రైల్వే సమ్మె విరమణ

లండన్, మార్చి 22: నౌకాసంస్థ కార్మికులజీతాల హెచ్చింపు ప్రాతిపదికపై తమ జీతాలను కూడ హెచ్చించేందుకు అంగీకరిస్తూ రైల్వే కార్మికులు సమ్మె విరమించారు. నూటికి పదివంతులు జీతాలు పెంచాలన్న నౌకా నిర్మాణకార్మికుని ప్రతిపాదనలపై యజమానులతో సంప్రదింపులు జరిపేందుకు కార్మికసంఘ ప్రతినిధులు అంగీకరించినందువల్ల, ఈ కార్మికులు ఇంతవరకూ చేస్తున్న సమ్మెను విరమించారు.

ఐతే రేపటినుండి పదిలక్షలకు పైగా ఇంజనీరింగ్ కార్మికులు చేసే సమ్మె విషయమై, ఇంతవరకూ మార్పు ఏమీ లేదు.

వ్యాపార, ప్రభుత్వ రంగాలను విడదీయ్యరాదు

ఎగుమతి వస్తు పరిశ్రమల వృద్ధి అవసరంఅనిసింఘానియా భావం

న్యూఢిల్లీ, మార్చి 23: వ్యాపారుల రంగం అనీ, ప్రభుత్వరంగం అనీ పరిశ్రమలు వ్యాపారాలలో ఛాందసంగా విడగొట్టడం మంచిదికాదు; అంతకంటె ఒకదానితో ఒకటి చేరి వస్తూత్పత్తిని పెంచడం ముఖ్యం; అని భారత వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య వార్షిక సమావేశంలో అధ్యక్షుడు శ్రీ లక్ష్మీపతి సింఘానియా అన్నారు.

ఏపరిశ్రమలు ఎవరిఅధీనంలోఉండాలనే వివాదాలలో కాలం వ్యర్థపుచ్చడం పనికిరాదనీ, అన్ని వర్గాలవారూ దేశీయార్థికాభివృద్ధికి దీక్షతో కృషి చెయ్యడం అవసరమనీ శ్రీ సింఘానియా అన్నారు.

ఛాందసంగాఉభయరంగాలనూ విడదీసి వ్యవహరిస్తేనూ, ఆవేశాలతో లేదా ప్రతివాదాలు చేస్తూ ఉంటేనూ అభివృద్ధి సాధ్యపడదు.

ఎగుమతివస్తు ఉత్పత్తికి కొత్త పరిశ్రమలను స్థాపించడం, ఉన్న వానిని బలపరచడం ఈనాడు అన్నిటికంటె ఎక్కువ అవసరం అని శ్రీ సింఘానియా అన్నారు. "మన పారిశ్రామిక వస్తు సంపద ఎగుమతుల వృద్ధి పరచడానికి విశేషదీక్షతో కృషి చెయ్యవలసిన తరుణం వచ్చింది. ఎగుమతిని వృద్ధి పరచడం ఈనాడు దేశం అంతా ఏకదీక్షతో సాధించవలసిన బాధ్యత."

మెట్రిక్ తరవాతనే సాంకేతికవిద్య మొదలు

"సాంకేతిక నిపుణులకొరత ఇప్పుడు దేశంలో పెద్దసమస్యగా పరిణమించింది. ఉన్నసాంకేతిక విద్యాలయాలలోనే ఉన్నతి తరగతులపెట్టి అటువంటివే విద్యాలయాలను ఎక్కువస్థాపించడం కాదు ఇప్పుడుచెయ్యవలసినపని. నేటి పరిశ్రమలకు అవసరమైన రకరకాల సాంకేతిక విషయాలలో శిక్షణఇప్పించడం అవసరం.

మనదేశంలో సాంకేతికవిద్య అతి హీనదశలో ఉన్నదని శ్రీ సింఘానియా అన్నారు. మన విద్యాసిద్ధాంతాలను పూర్తిగా తిరుగతోడాలి. విద్యార్థుల కాలాన్ని వ్యర్థపుచ్చుకుండా మెట్రిక్ పూర్తయినవెంటనే సాంకేతికవిద్య నిచ్చేవిధాటు చెయ్యాలని శ్రీ సింఘానియా అన్నారు.

విదేశీద్రవ్యాల అర్జనను పెంచుకోవలసినఅవసరం ఇప్పుడు అధికమయింది. 1956-57 లో తేయాకు, జీడిపప్పు మినహా మిగతా అన్నిసరుకుల ఎగుమతి పడిపోయింది. ముఖ్యంగా ప్రత్తి, వస్త్రం, సూంగనీస్, నూనెలఎగుమతి తగ్గిపోయింది.

విదేశీద్రవ్యం కొరతఅవుతున్నందువల్ల దిగుమతులను అన్నిరకాలూ తగ్గించుకోడమేకాదు, మనదేశం అభివృద్ధికి అత్యవసరమైన యంత్రపరికరాల దిగుమతికూడా పరిమితం చేసుకోవలసి వస్తున్నది దిగుమతి భారం ధాలుమరీ ఎక్కువగా ఉన్నందువల్లఅధికారులు అనధికారులతో ఒకచిన్న పరిశీలక సంఘాన్ని నియమించడం అవసరంఅని శ్రీ సింఘానియా అన్నారు.

మనదేశంలో వ్యాపారమూ పరిశ్రమలూ ఎవరో కొన్ని కుటుంబాల వారి అధీనంలో ఉంటున్నమాటనిజమే. కాని ఇవి కొత్త పద్ధతికి చిహ్నమనుకోడం పొరపాటు. ఇది మనదేశంలో వ్యాపారాసక్తిలోపానికి, ఆర్థిక హైన్యతకు చిహ్నంఅని శ్రీ సింఘానియా అన్నారు.

దీనికితోడు ప్రభుత్వ విధానాలు, నిర్బంధాలు, శాసనాలు అన్నీ వ్యాపారులకు ప్రతిబంధకాలౌతున్నాయి. ఈనాడు ఎవరైనా ఒక కొత్త పరిశ్రమ లేక వ్యాపారం ప్రారంభించాలంటే, కంపెనీ శాసనాన్నిగురించీ నిర్బంధాలనియమాలనుగురించీ కార్మిక శాసనాలనుగురించీ సలహా దార్లను ఒకపెద్ద సిబ్బందిని పెట్టుకొని మరీ ప్రారంభించవలసి వస్తున్నది.

జాతీయదాయాభివృద్ధి సాధించడం సామాన్య సమస్యకాదు. ప్రస్తుతపు జాతీయదాయం రు 11 వేల కోట్లనీ 1976 కి రు 27 వేలకోట్లకి పెంచగలిగితే కూడా, జనాభా పెరుగుదల మూలంగా అది తలకి ఆదాయం రెట్టింపు మాత్రమే లెక్కకువస్తుంది. అందువల్ల జనసాలను పరిమితం చెయ్యడానికి ప్రజలలో విరివిగా ప్రచారం అవసరం.

ప్రభుత్వం ద్రవ్య, సుంకవిధానాలను బట్టే పెట్టుబడి హెచ్చు ఉంటుంది. వస్తువులుధరలు పెరిగిపోతున్నాయి కదా అని మరీ పరపతి పుట్టకుండా చెయ్యడం అభివృద్ధికిహాని, ధరలు పెరుగుతున్నాయంటే అది లోని ఏదోమరోరోగానికి పైన కనబడే లక్షణమే కాని అదే అసలు మూలరోగంకాదు. పైపైలక్షణాలకి చికిత్సచేసి ధరల్ని అదుపులో పెడితే సమస్య పరిష్కారం కాదు. దీనికితగిన చికిత్స వస్తోత్పత్తివృద్ధి ఒక్కటే. పైగా జాతీయదాయం, ఖర్చుల పరిధీ పెరుగుతూవుంటే ధరలు కొంత పెరక్కమానవు. కిందటి రెండేళ్లలోనూ ప్రభుత్వ ద్రవ్య, సుంకవిధానాలలో ఎంతసేపూ ధరల్ని అదుపు చెయ్యాలనే దృష్టేకాని పరిశ్రమాభివృద్ధినీ, వస్తూత్పత్తి వృద్ధినీ ప్రభుత్వం గమనించడంలేదు. పన్నుల భారం మరీ ఎక్కువకావడం పెట్టుబడిలోపానికి ఒక ముఖ్యకారణం. అనవసరపెట్టుబడి వ్యాపారం క్రమంగా పరిణతి చెందలేదు. ఉన్నదానిపై నిర్బంధాలతో అది సంకుచితమైపోయింది.

భారతదేశంవంటి పేదదేశంలో వస్తుసామగ్రి కొనుబడి ఒక్కటే కాదు, ద్రవ్యం నిలవ బాగాచేయించడంకూడా సమానమైన సమస్యే. పారిశ్రామిక వస్తుసామగ్రికి తగిన కొనుబడిఉంటేనే పరిశ్రమలు, వ్యాపారం వృద్ధిచెందుతాయి.

స్టేట్ బాంకు పల్లెప్రాంతాలలో పని ప్రారంభించడం మంచిదే. కాని పల్లెప్రాంతాలనుంచి ధనం పట్నాలకు రావడానికి బదులు, పట్నాలలో సేకరించిన ధనం పల్లెప్రాంతాలకు చేరకుండా జాగ్రత్తపడ్డం అవసరం అని శ్రీ సింఘానియా హెచ్చరించారు.

"పాకిస్తాన్ జిందాబాద్"

కలకత్తా ఎన్నికలో ప్రత్యర్థుల నినాదాలు

కలకత్తా, మార్చి 22: తమ నియోజక వర్గంలో జరిగిన ఎన్నికలలో పాకిస్తాన్ జిందాబాద్ అనీ, మహమ్మద్ ఇస్మాయిల్ నెగ్గితే, కలకత్తా పాకిస్తాన్‌లో చేరుతుందనీ ప్రత్యర్థులు నినాదాలు చేశారనీ, ఈ చర్య దేశద్రోహకరమనీ పశ్చిమ బెంగాల్ శాసనసభలో ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ నిన్న అన్నారు.

డాక్టర్ రాయ్ ప్రకటనవల్ల రాష్ట్రంలోని అల్పసంఖ్యాకులలో ఆందోళన అధికమైందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు తంతి వార్త ఇచ్చానని శాసన సభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు నేడు తెలిపారు. ఈ నినాదాలు స్వయంగా మీరు విన్నవేనా అని ఆయన ముఖ్య మంత్రిని ప్రశ్నించాడు.

ఈ నినాదాలు తాము విన్నవే అని చెప్పుతూ, డాక్టర్ రాయ్ యిలా అన్నారు. "నేను పోటీ చేసిన చాబజార్ నియోజక వర్గంలో పోలింగ్ జరిగిన మార్చి 14 న మా ఇంటి మేడమీది వరండాలో నిలబడి ఉన్నాను. ఆ సమయంలో మహమ్మద్ ఇస్మాయిల్‌ను సమర్థించే కొంతమంది ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపులో శ్రీ ఇస్మాయిల్ కూడా ఉన్నారు. ఈ ఊరేగింపులో కొంతమంది పాకిస్తాన్ జిందాబాద్ అనీ, శ్రీ ఇస్మాయిల్ నెగ్గితే, కలకత్తా పాకిస్తాన్‌లో చేరుతుందనీ నినాదాలు చేశారు. న్యాయశాస్త్ర మర్యాదలనుమీరి, దేశంలో అసంతృప్తి కలగచేస్తే తప్ప, హిందువునుగాని, ముస్లింనుగాని శిక్షించడానికి వీలులేదు. హిందూ దేశంలో భారతీయ వ్యతిరేక దృక్పథం ఉండే పౌరులకు రక్షణ కల్పించవలసిన పనిలేదు. ఈ విషయాన్నే నిన్న స్పష్టం చేద్దామని అనుకొన్నాను. నా ప్రకటనవల్ల దేశంలో అశాంతి చెలరేగితే, దానిని నివారించడానికి తగు చర్యలు తీసికొనడానికి సిద్ధంగా ఉన్నాం."

ముఖ్య మంత్రి ప్రకటనవల్ల అల్పసంఖ్యాకులకు కలిగిన ఉపద్రవాన్ని చర్చించాలని శ్రీ బాసు ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు కాని, ఈ విషయాన్ని బడ్జెట్ పద్దుపై జరిగే చర్చలో పరిశీలించవచ్చునని వాయిదా తీర్మానాన్ని ఉప సభాపతి త్రోసి వేశారు.

మార్చి 30 ఏప్రిల్ 1 బ్యాంకులకు శెలవు

న్యూఢిల్లీ, మార్చి 23: 1957 ఏప్రిల్ 1 తే ప్రభుత్వ కార్యాలయాలకు నయాపైస ప్రారంభోత్సవం కారణంగా శెలవు యివ్వవలసి వస్తుందని భారత ప్రభుత్వం నిర్ణయించింది. బ్యాంకులకు మాత్రం మార్చి 30, ఏప్రిల్ 1 వ తేదీలు పుదినాలు. ప్రభుత్వ లెక్కలన్నీ ఆరోజునుంచి దశాంశ నాణెముల పద్ధతిలోనే వుంటాయి.

గూడ్సుబండితో లారీ ఢీ: నలుగురు మృతి

న్యూఢిల్లీ, మార్చి 23: సాఖ్‌దార్ జంగ్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఒకగూడ్సు బండిని లారీ ఢీ కొన్నందువల్ల నలుగురు మరణించారు. డ్రైవరుకు తీవ్రంగా గాయాలు తగిలాయి. యమునానదిఒడ్డునుండి ఇసుక తెచ్చేందుకు ఈలారీ వెళుతోంది. చనిపోయిన నలుగురూ కూలీలు. గాయపడిన డ్రైవరును ఆసుపత్రిలో చేర్చారు.

పాక్ కాశ్మీరు ముస్లింల దుస్థితి

తిండికూడా లేదు

శ్రీనగర్, మార్చి 22: పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్‌లో ప్రజలు పడుతున్న అవస్థలను గురించి, అక్కడ "హఫ్ర్ జా కాశ్మీర్" అనే పత్రికకు సంపాదకుడుగా పనిచేసిన ఖ్వాజా సనా వుల్లా నేడు వెల్లడి చేశారు.

ఖ్వాజా సనా వుల్లాను పాకిస్తాన్ అధికారులు పట్టుకొని భారతదేశంలోకి తోసివేశారు. బ్రిటన్‌నుంచి దిగిన పార్లమెంటు సభ్యులు ఇద్దరికి "ఆజాద్ కాశ్మీర్"లోని పరిస్థితులను వివరిస్తూ కొంత సాహిత్యాన్ని ఇచ్చి వున్నందువల్ల పాక్ అధికారులు ఈయన్ను గెంటివేశారు.

ఖ్వాజాసనావుల్లా పాకిస్తాన్ ఆక్రమణలోవున్న కాశ్మీర్‌లో ప్రజలు అనుభవిస్తున్న దుర్భరస్థితిని ఇట్లా వివరించారు. పాకిస్తాన్ అక్కడ రోజు జనాన్ని అరెస్టుచేస్తూ, ఆజాద్ కాశ్మీర్ రక్షణ చట్టంక్రింద విచారణలేకుండా ఖైదుల్లోపెట్టి వేస్తోంది. పశ్చిమ పాకిస్తాన్‌లోని ఖైదులు, పల్లాంద్రి, ముజఫరాబాద్‌లలోని జైళ్లు, ఇటువంటి నిరపరాధులయిన ఖైదీలతో నిండిపోయి వున్నాయి.

పూంచ్‌లో ప్రజలను పంజాబు సాయుధపోలీసులు, పాకిస్తాన్ సైన్యం పెట్టిన అవస్థలు ఇన్నీ అన్నీ కావు. అక్కడ ఆ పోలీసులు, ఆ సైన్యంచేసిన ఘోరకిరాతకపు పనులు వర్ణించడానికి లేదు. శక్తిమీద బాంబులు ప్రయోగించారు. పూంచ్‌లో సాయుధవిప్లవం జరిగింది. ఆ విప్లవనాయకుణ్ణి - ఆయన పేరు క్వేదైస్ ఖాన్ మహమ్మద్ - పట్టుకుని ఉరితీసివేశారు. ఉరితీసి భారతదేశం పారిపోయినాడని ప్రచారం మొదలుపెట్టారు.

పాక్ ఆక్రమణలో వున్న జనం ఎవరికీ భారతదేశం అంటే ద్వేషం లేదు. పాకిస్తాన్ సాగిస్తున్న ఆ ద్వేష ప్రచారంలో ఎవ్వరూ పాల్గొనడం లేదు; పట్టించుకోవడంలేదు. కరాచీ రేడియోలో అక్కడరోజూ ప్రదర్శనలు జరుగుతున్న ప్రచారం అవుతున్న వార్తలన్నీ వట్టి అభూత కల్పనలు; పచ్చి అబద్ధాలు. పాక్ అధికారులు, అక్కడ పెద్దలెవరూ ప్రదర్శనలకు దొరక్క, బడిపిల్లలను తన్ని, వారి చేత ఈ ఊరేగింపులు చేయిస్తున్నారు.

కాశ్మీరీ ముస్లిం పాకిస్తాన్‌లో పంచముడు

పాకిస్తాన్‌లో కాశ్మీర్ ముస్లిం అంటే పడదు. ఆముస్లింను పాకిస్తాన్ వారు ఎవ్వరూ తమతో సమానుణ్ణిగా చూడరు. ఉద్యోగాలలో, ఉచిత వేతనాలు ఇవ్వడంలో కాశ్మీరీలకు పెద్ద సున్నా చుడుతున్నారు. అసలు వారంటే పాకిస్తాన్‌కు విశ్వాసంలేదు. కాశ్మీర్ ముస్లింకు ఒక చిన్నఉద్యోగం దొరకాలంటే, అతను పెట్టుకున్న దరఖాస్తు, పోలీసు గూఢచారి శాఖ అంతా తిరిగిరావాలి. అసలు "ఆజాద్ కాశ్మీర్" లోనే కాశ్మీరీలకు స్థానం లేదు. ఆ ఆక్రమిత ప్రాంతం పరిపాలనలోవున్న కాశ్మీరీ ఉద్యోగులను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. అంతా కలిసి డజనుమందేలేరు.

ఆక్రమిత కాశ్మీర్ భూభాగంనుంచి పాకిస్తాన్ సైన్యం తొలగిపోతే, ఆ ప్రాంతం వెంటనే భారతదేశంలో కలిసిపోతుంది. అందులో నాకు ఎటువంటి అనుమానమూలేదు.

ఆజాద్ కాశ్మీర్‌లో పరిపాలనంతా పాకిస్తానే సాగిస్తుంది. పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాల శాఖ యొక్క విస్తరణమే ఆజాద్ కాశ్మీర్ పరిపాలన; అక్కడి ఉద్యోగులంతా కరాచీనుంచి దిగుమతి అయినవారే. అక్కడి "ఆజాద్" ప్రభుత్వానికి ఒక ప్రధాన కార్యదర్శి వున్నాడు. ఆయనద్వారా ఈ పరిపాలన సాగుతూ వుంటుంది. ఇప్పుడు ఆ పనిలో అజీజ్ హుస్సేన్ అనే అతను వున్నాడు. ఇతను పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగి. ఇక ఈయనే అడిషనల్ సైనానషియల్ కమిషనరు; పూంచ్ పాలకుడు; అడవుల శాఖ కార్యదర్శి; ఎన్నికలకమిషనరుతెక్కినఅన్ని ముఖ్

రైల్వే సర్వీస్ కమిషన్ మద్రాసు.

ఎంప్లాయిమెంటు నోటీసు నెం. 1/57/416

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కొరబడుచున్నవి.

దక్షిణ రైల్వే

కేటగిరీ I: అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వర్క్సు. స్కేలు రు.150-225 20 ఖాళీలు, (ఇందులో 24 షెడ్యూల్డు కులములకు, షెడ్యూల్డు తెగలకు 5, ఆంగ్లో ఇండియనులకు 21 ప్రత్యేకింపబడినవి.) వయస్సు: 1-4-57 తేదీ నాటికి 20-30 సం॥ల మధ్య వుండవలెను. యోగ్యతలు: రికగ్నైజ్‌డ్ ఇన్‌స్టిట్యూషన్‌లో సివిల్ ఇంజనీరింగు డిప్లొమా పొందియుండవలెను.

కేటిగరీ II: అప్రెంటీస్ అసిస్టెంటు డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్) స్కేలు రు. 100-185. (అప్రెంటీస్‌షిప్ 1 సం॥రం కాలములో నెలకు రు.80/-లు స్టయిపెండు చెల్లించబడును. ఖాళీలు 40 (ఇందులో 6 ఖాళీలు షెడ్యూల్డు కులములకు, 8 ఆంగ్లో ఇండియనులకు కేటాయింపబడినవి) వయస్సు: 1-4-1957 తేదీకి 20-30 సం॥ల మధ్య వుండవలెను. యోగ్యతలు: (ఎ) మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానమైన పరీక్ష అయివుండవలెను. (బి) బిల్డింగ్ డ్రాయింగు, ఎస్టిమేటింగు, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, అండ్ మెటీరియల్సు, మెన్సురేషన్, ప్రాక్టికల్ జ్యామెట్రీ, అప్లయిడ్ మెకానిక్స్, సర్వేయింగ్, హైడ్రాలిక్స్, అండ్ ఇరిగేషన్, మరియు ఎర్త్‌వర్క్సు అండ్ రోడ్ మేకింగు నందు హైయ్యర్ గ్రేడ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు అయివుండవలెను. లేదా ఓవర్సీర్స్ లేక డ్రాఫ్ట్స్‌మెన్ క్లాస్ పరీక్ష, ఇంజనీరింగు స్కూలు లేక కాలేజి నుండి, అయి డిప్లొమా పొందియుండవలెను. (సి) డ్రాయింగు ఆఫీసు లేక సివిల్ ఇంజనీరింగు డిపార్టుమెంటులో రెండు సం॥ల అనుభవము వుండవలెను. ఎంచుకొనబడిన అభ్యర్థులు, రు. 100/- ల సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించి, అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.

కేటిగరీ III-డ్రాఫ్ట్స్‌మెన్ (సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్సు) స్కేలు రు. 100-185 (ఒక సం॥రం ట్రెయినింగు కాలములో నెలకు రు. 80/- వంతున యివ్వబడును.) ఇందులో 1 ఖాళీ షెడ్యూల్డు కులములకు ప్రత్యేకింపబడినది. వయస్సు: 1-4-1957 తేదీనాటికి 20-30 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు: (1) మెట్రిక్యులేషన్ పరీక్ష కావలెను. లేదా అందుకు సమానమైన పరీక్ష కావలెను. మరియు (బి.) ఎల్. ఎం. ఇ. లేక ఎల్. ఇ. ఇ. పరీక్ష కావలెను.

కేటిగరీ IV: నర్సు (స్త్రీ) స్కేలు రు. 100-185: ఖాళీలు 20. (ఇందులో 5 ఖాళీలు షెడ్యూల్డు కులములకు, 1 ఆంగ్లో ఇండియన్‌లకు కేటాయింపబడినది.) వయస్సు: 1-4-1957 తేదీనుండి 20-30 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు: రోగుల నర్సింగులోను, మిడ్‌వైఫరీలోను పూర్తి యోగ్యతలు కలిగియుండవలెను. అపరేషన్ థియేటరు వగైరాలలోను, గ్రామ ప్రాంతములు సేవ చేయు అనుభవమును కలిగియున్న, అవి ప్రత్యేక యోగ్యతలుగా భావింపబడును. అవివాహితులు లేక విధవలు-యెట్టి జంజాటకములు లేకుండు వారుగ నుండవలెను. ఎన్నుకొనబడినవారు 5 సం॥ల వరకు వివాహము చేసికొనరాదు. ఖాళీ ఉన్నచో బారెక్సులో నివాసవసతులు యేర్పరచబడును.

కేటిగరీ V: ట్రాఫిక్ అపెరెంటీసులు: 1 ఖాళీ షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు ప్రత్యేకింపబడినది. మూడు సం॥ల అప్రెంటీస్ షిప్‌కు రు. 100/-, 2వ. 105/- రు. 110/- చెల్లించబడును. ట్రెయినింగు సంతృప్తికరముగా పూర్తి చేసిన తరువాత, వారు అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగా లేక ఇతర ట్రాఫిక్ కాటగిరీలలో రు. 150-225 స్కేలులో నియమింపబడుదురు. అప్పట్లో రు. 1,000 సెక్యూరిటీ డిపాజిట్టు యివ్వవలెను. వయస్సు: 20 నుండి 24 సం॥ల మధ్య యుండవలెను. యోగ్యతలు: రికగ్నైజ్‌డ్ యూనివర్శిటీలో పట్టభద్రుడై వలెను. ఎత్తు 5'-4''. కంటిచూపు గ్లాసులు లేకుండా సాధారణము.

కేటిగరీ VI: 1 వ గ్రేడ్ గుమాస్తా: స్కేలు రు. 80-220. (పోటీ పనులలో ట్రెయినింగు పొందునప్పుడు రు. 80/- స్టయిఫండు యివ్వబడును.) ఖాళీలు 65 ఇందులో 2 ఖాళీలు షెడ్యూలు కులములకు, 2 ఆంగ్లో ఇండియనులకు కేటాయింపబడినవి. వయస్సు: 1-4-1957 తేదీనాటికి 18-25 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు: రికగ్నైజ్ అయిన యూనివర్శిటీ గ్రాడ్యుయేటుగా నుండవలెను. I లేక II తరగతి ఎం.ఏ, ఎం. ఎస్‌సి., ఎం. కాం. అండి అవర్సు గ్రాడ్యుయేట్లకు ప్రత్యేకత చూపబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఒక సంవత్సరం ట్రెయినింగు పొందవలెను. అటు తర్వాత ఇండియన్ గవర్నమెంటు రైల్వే అకౌంట్సు కోడ్‌వాల్యూం I లో నిర్ణయింపబడిన అనెండిక్సు II A-పరీక్షలో ఉత్తీర్ణులైనచో ఉద్యోగములో ఖాయము చేయబడుదురు. ఉద్యోగములో ప్రవేశించిన తేదీ లగాయతు ఈ డిపార్టుమెంటువారి పరీక్షలు, కనీసము మూడు సం॥ల లోగా 4 సులు ధపాలలో పరీక్ష కాకున్నయెడల అభ్యర్థి ఉద్యోగమునుండి తొలగింపబడును.

కేటిగరీ VII రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సుకు సబ్ ఇన్‌స్పెక్టర్-గ్రేడ్ II. రు 80-160. స్కేలు (నెలకు రు 60/- ట్రైనింగు కాలములో యివ్వబడును.) 8 ఖాళీలు. (ఇందులో 2 షెడ్యూల్డు కులములకు, మరొకటి ఆంగ్లో ఇండియనులకు కేటాయింపబడినది). వయస్సు: 1-4-1957 నాటికి 19, 24 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు: ఇంటర్మీడియేటు లేక అందుకు సమానమైన పరీక్ష అయివుండవలెను. ఆటలలో మంచి ప్రవేశముండవలెను. స్పోర్టు, అథ్లెటిక్సులలోను ఆర్మ్డు ఫోర్సులలోను, ఎన్. సి. సి. వగైరాల్లో అనుభవము వుండవలెను. ఇవి అదనపుయోగ్యతలుగా భావింపబడును. ఎత్తు 5'-6''. గుండె: 32 అం॥ సాధారణం, 34'' ఊపిరి యోగబీల్చినప్పుడు వుండవలెను.

కేటిగరీ VIII: క్లెసర్: (సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్. స్కేలు రు 60-150. 2 ఖాళీలు (ఒకటి షెడ్యూల్డు కులములకు మరొకటి ఆంగ్లో ఇండియనులకు కేటాయింపబడినది. వయస్సు 1-4-57 తేదీనాటికి 18-30 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష అయివుండి, డ్రాయింగులో డిప్లొమా పొందియుండవలెను. ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు లైసెన్సియేట్లకు ప్రత్యేకత చూపబడును.

కేటిగిరి IX: క్లెసర్ (సివిల్) స్కేలు రు. 60-150 ట్రెయినింగు కాలము 3 నెలలు రు. 60/- నెలకు స్టయిఫెండు యివ్వబడును. ట్రెయినింగు కాలములో సంతృప్తికరమైన రిపోర్టు పొందిన వారినే ఉద్యోగములో వుంచుకొనబడును.) ఖాళీలు 31. ఇందులో (7 షెడ్యూల్డు కులములవారికి, 3 ఆంగ్లో యిండియనులకు కేటాయింపబడినవి.) వయస్సు: 1-4-57 తేదీకి 18-30 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను. మరియు మెట్రిక్యులేషన్ పరీక్షలో డ్రాయింగు సబ్జక్టు లేనిచో డ్రాయింగులో ప్రత్యేకమైన ప్రభుత్వపరీక్ష అయి వుండవలెను.

కేటిగరీ X: క్లెసర్ (మెకానికల్) స్కేలు రు. 60-150 (ట్రెయినింగు కాలము 3 నెలలలోను నెం. 1 టికి రు. 60/- స్టయిఫెండు యివ్వబడును. తృప్తికరమైన రిపోర్టు పొందినవారే ఉద్యోగములో నుంచుకొనబడుదురు. ఖాళీలు 30. (26 దక్షిణరైల్వేకు చెందినవి. 5 ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీకి చెందినవి.) 5 షెడ్యూల్డు కులములకు, 2 ఆంగ్లో ఇండియనులకు కేటాయింపబడినవి. వయస్సు: 1-4-1957 తేదీకి 18-30 సం॥ల మధ్య నుండవలెను. యోగ్యతలు: మెట్రిక్యులేషన్ తరగతుకు సమానమైన పరీక్ష అయివుండి, మెట్రిక్యులేషనులో డ్రాయింగు సబ్జక్టుగా లేనివారు ప్రత్యేకముగా డ్రాయింగులో ప్రభుత్వపరీక్ష అయి వుండవలెను.

కేటిగరీ: XI లేబరేటరీ టెక్నిషియను స్కేలు రు. 60-150 3 ఖాళీలు ఒక ఖాళీ షెడ్యూలు కులములకు, ఒకటి ఆంగ్లో యిండియనులకు కేటాయించి యున్నది. యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష అయివుండవలెను. రెండు సం॥ల ట్రెయినింగు పూర్తి అయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వములచే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ వారిద్వారా లేబరేటరీ టెక్నిషియను సర్టిఫికేటు పొందియుండవలెను. క్రిస్టియన్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, పాకిస్థాన్, బర్మా, సిలోన్‌వారు యిచ్చిన లేబరేటరీ టెక్నిషియను "డిప్లొమా మరియు ఆర్. ఎ. ఎం. సి. సర్టిఫికేటుగాని పొందియుండవలెను.

కేటిగరీ XII: కాంపౌండరు - స్కేలు రు 60-130. 20 ఖాళీలు. (4 ఖాళీలు షెడ్యూల్డు కులముకు, 2 ఆంగ్లో ఇండియన్‌లకు) వయస్సు 1-4-1957 నకు 20—30 సం॥ల మధ్య వుండవలెను. యోగ్యతలు: డిస్పెన్‌సింగులో అనుభవము మరియు, తర్ఫీదు పొందిన సర్టిఫికేటు రికగ్నైజ్‌డ్ కాలేజిన స్కూలు నుండి లేక గవర్నమెంటు ఎగ్జామినర్సునుండి పొంది రిజిష్టరు చేసికొని యుండవలెను. గ్రామ ప్రాంత అనుభవమున్నచో వారికు అధికయోగ్యతగా తీసికొనబడును.

కేటిగరీ XIII - పైప్‌ఫిట్టరు రు 60-130. 81 ఖాళీలు - ఇందులో 14 షెడ్యూల్డు కులములకు 6 ఆంగ్లో ఇండియనులకు కేటాయింపబడినవి. వయస్సు: 1-4-1957 తేదీకి 18—25 సం॥ల మధ్య వుండవలెను. యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానమైన పరీక్ష అయివుండవలెను. పైపు రైటింగులో గవర్నమెంటు లోయర్ గ్రేడ్ పరీక్ష అయివుంటూ నిమిషమునకు 40 పదముల వేగము కలిగియుండవలెను.

రాష్ట్రంలో బస్సు లారీ వ్యవస్థలు

రాయలసీమ కార్మికుల కోర్కె

హిందూపురం, మార్చి 23: ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని బస్సు సర్వీసులు, లారీ సర్వీసులు జాతిపరంచేసి, వెంటనే రాష్ట్రం అంతటికి ఒక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థ యేర్పరచాలని ప్రస్తుతం ఆయా సర్వీసులలో వున్న కార్మికులు అందరిని ఆపదస్థలో చేర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇక్కడ జరిగిన రాయలసీమ మోటార్ కార్మికుల, సాధారణ కార్మికుల సంఘ అత్యవసర సర్వ సభ్య సమావేశంలో తీర్మానించడమైనది. సంఘ కార్యాలయంలో జరిగిన ఈసమావేశానికి కార్యదర్శి శ్రీ బి. జి. నరసింహయ్య అధ్యక్షత వహించారు.

మోటారు కార్మికులకు రక్షణ కల్పించే నిమిత్తం మోటారుబండ్లు చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి కేంద్ర రవాణాశాఖ మంత్రి చాలకాలం క్రిందట హామీ ఇచ్చినా, ఇంతవరకు ఆ సందర్భంలో ఎట్టి చర్యలు జరుపలేదని సూచిస్తూ, సవరణబిల్లు వెంటనే ప్రవేశపెట్టమని కోరుతూ సమావేశంలో మరొక తీర్మానం చేయడమయినది.

ఏప్రిల్ 12 వ తేదీని సంఘ వార్షిక సమావేశం జరపడానికి తీర్మానించడమయినది.

లారీలు 'ఓవర్‌లోడ్' చేసే విషయములో డ్రైవర్లు, క్లీనర్లకు బాధ్యత అని హిందూపురం లారీ యజమానుల సంఘం ఇటీవల చేసిన తీర్మానంలో ఉన్నది. దానిని ఖండిస్తూ, లారీలు 'ఓవర్‌లోడ్' చేయడంలో డ్రైవర్లకు, క్లీనర్లకు ఎట్టి బాధ్యత లేదనీ, యజమానులు, బ్రోకర్లే దానికి బాధ్యులు అని సూచిస్తూ సమావేశంలో మరొక తీర్మానం చేయడమైనది.

ఆంధ్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్మిక సమాఖ్య, హైదరాబాదు ప్రభుత్వరవాణా కార్మిక సంఘాల సంయుక్త మహాసభకు ప్రతినిధులను పంపడానికి తీర్మానించడమయినది.

మోటార్ కార్మికుల కనీసవేతనాలు పునర్నిర్మించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నియమించనున్న సంఘంలో ఆంధ్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్మిక సమాఖ్యకు ప్రాతినిధ్యం కల్పించాలని, లారీ కార్మికులకు కూడా కనీసవేతనాలు నిర్ణయించాలని సమావేశం ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

త్రైపాక్షిక సంఘ సిఫార్సులు అమలు పరచాలని కార్మికులు ఆందోళన చేసినప్పటికి, ప్రభుత్వం ఈ సందర్భంలో జారీ చేసిన ఉత్తర్వును చట్టంలో పొందుపరచితే తప్ప దానిని అమలుపరచ వీలులేదని అధికారులు చెప్పుతున్న కారణంచేత, త్రైపాక్షిక సంఘ సిఫార్సులు పొందుపరచుతూ ఒక చట్టం చేయాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినది. అంతవరకు యజమానులకు, కార్మికులకు కార్మిక శాఖాధికారి మధ్యవర్తిత్వం నెరపి, అవి అమలు జరిగేటట్లు చూడాలని కూడా సమావేశం కోరినది.

ఫిబ్రవరి26వ తేదీని సజ్జలపల్లి గ్రామం వద్ద సంభవించిన లారీ ప్రమాదంలో ఒక బాలుడు మృతిచెందినందుకు సమావేశం సంతాపం వెలిబుచ్చినది. ఆ ప్రమాదంలో గ్రామప్రజలు లారీ డ్రైవరుపైనా, క్లీనరుపైనా దౌర్జన్యం చేయడాన్ని గర్హిస్తూ, ఈ విషయమై తగు చర్యలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం చేయడమైనది.

రెండువేల రూపాయల దొంగతనం

చీరాల, మార్చి 21: బాపట్లతాలూకా కొత్తపాలెం కొమరగుడు పుగారు రైతు పాలపర్తి కృష్ణారెడ్డి పుగారు పేట్లు పరచూరులోని వి. ఎల్. టి. డి. సంస్థకు విక్రయించి, ఆ సంస్థవారివద్ద దాని మూల్యం 2,221 రూపాయలు తీసుకొని జేబులో పెట్టుకొని వస్తూ ఉండగా ఎవరో ఆయన జేబుకొట్టి ఆ డబ్బు కాజేశారు, ఆయన పరచూరు పోలీసువారికి ఫిర్యాదుచేశారు. చీరాల పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ సి. శ్రీనివాసులునాయుడు పరచూరు పోలీసువారి సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

శ్రీమతి వాణీ రమణారావు ప్రమాణ స్వీకారం

హైదరాబాదు, మార్చి 22: భద్రాచలం ద్విసభ్య నియోజకవర్గంలోని రిజర్వుడ్ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి వాణీ రమణారావు ఇవాళ్ళ శాసనసభ సభ్యత్వ ప్రమాణం చేశారు. దేశంలోని రాష్ట్ర శాసనసభ లన్నింటిలోనూ ఒక కోయజాతి మహిళ శాసన సభ సభ్యురాలు కావడం ఇదే మొదటిసారి. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యురాలుగా శ్రీమతి వాణీ రమణారావు ఇవాళ్ళ ప్రమాణస్వీకారం చేసింది. శాసనసభకు ఎన్నికయినందుకు ఆమెను సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అభినందించారు. శాసనసభ్యులందరూ ఆమెను అభినందించారు.

గణపురం (వరంగల్లుజిల్లా) నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసనసభకు ఎన్నికైన శ్రీ బేతి కేశవరెడ్డి.

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు, మార్చి 23: ఎన్నికల అనంతరము జరిగిన సంఘర్షణవల్ల అయిదురు గాయపడినందున సంగారెడ్డి, జోగిపేట పాపన్నపేటలలో 144 వ సెక్షన్‌ను జారీచేశారు. పరిస్థితి ఇప్పుడు అదుపులోకి వచ్చిందట.

సికింద్రాబాదు మేయరు శ్రీ ముకుందదాసమలాని స్థానికస్వపరిపాలనా మంత్రికి మంగళవారం తేనేటి విందుచేశారు. నగరానికి వెంటనే నీటి సరఫరా వృద్ధి చేయటానికి ఆర్థికసహాయంచేయాలన్నారు. మంత్రి సమాధానంఇస్తూ మదరాసు కార్పొరేషన్‌కు రు 4 కోట్లు అదాయంవస్తుంటే అందులో జనాభాగల జంటనగరాలకు కోటి అయినా లేకపోవడం శోచనీయమన్నారు. ఆర్థికపరిస్థితి కట్టుదిట్టం చేసుకుంటే ప్రజలకు అధికసౌకర్యాలు చేకూర్చవచ్చని మంత్రి అన్నారు. శ్రీ గాజేపల్లి జగన్నాథం అభివందనలు తెలిపారు.

అమ్ముగూడ, గోల్కొండ, కుమరయ్య భూమి, గయాసుద్దీన్ అవరణ, రాంగోపాల్‌పేటల్లో మురికివాడలను రు 2,72,000 ల ఖర్చుతో బాగు చేయించే కార్యక్రమాన్ని సికింద్రాబాదు పురపాలకసంఘం ప్రారంభించనున్నది.

హైదరాబాదులో 80 పేటల్లో మార్చి 26 ఉదయం 8 గంటలనుంచి 27 ఉదయం 4 గంటలవరకు పంపుల యంత్రాల మరమ్మత్తులు జరుగవలసి వున్నందున పంపుల్లోంచి నీళ్లురావని నీళ్లనిలవచేసుకోవాలని అధికారులు తెలుపుతున్నారు.

చేనేతమగ్గాల నమోదు

మదరాసు, మార్చి 23: కన్యాకుమారి జిల్లా మినహా మిగతా రాష్ట్రమంతటా చేనేతమగ్గముల నమోదు (రిజిస్ట్రేషన్) పూర్తి అయింది. ఇంతవరకు 4 లక్షల 21 వేలమగ్గాలున్న వనిఅధికారుల లెఖ్ఖల బట్టి తెలుస్తున్నది. ఈ నెలాఖరులోగా కన్యాకుమారి జిల్లాలో కూడ నమోదు పూర్తి అవుతుంది.



శ్రీ అయా-చితుల హనుమచ్ఛాస్త్రి కేంద్ర ప్రభుత్వోద్యోగంపై తిరుపతి నుంచి మద్రాసుకు వెళ్లుతున్నప్పుడు ఫోటోలు. కూర్చున్నవారు (ఎడమనుంచి) శ్రీ టి. సి. వీరరాఘవశర్మ, శ్రీ టి. వీరరాఘవ శర్మ, శ్రీ బి. యస్. వేంకట నారాయణ, శ్రీ అయా-చితుల హనుమచ్ఛాస్త్రి, శ్రీ టి. వెంకటకృష్ణయ్య, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ. నిల్చున్నవారు: శ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్య శర్మ, శ్రీ వేంకప్పశాస్త్రి, శ్రీ నెలబాలుడు, శ్రీ చరణదాసు, శ్రీ జ. మాధవ మూర్తి.

56-57 లో అదనంగా రు 27 కోట్లు ఖర్చు

రాష్ట్ర శాసనసభ మంజూరుకు ప్రతిపాదన

హైదరాబాదు, మార్చి 22: ఆర్థిక మంత్రి శ్రీ కళా వెంకటరావు ఇవ్వాళ్ళ శాసన సభలో 1956-57 లో అదనపు ఖర్చులకు గాను రెవిన్యూ కొతా క్రింద రు 15, 92, 15, 300 లు పెట్టుబడి కొతాక్రింద రు 11, 88, 31, 400 లు మంజూరు కోరారు.

వివిధ పద్దుల క్రింద అయ్యే ఈ ఖర్చు 1956 నవంబరు 1 వ తేదీనుండి 1957 మార్చి 31 వరకు తెలంగాణా ప్రాంతంలో ఖర్చులకు గాను గవర్నరు మంజూరు చేసే దానికి 1956-57 ఆంధ్ర ప్రాంత బడ్జెటులో కేటాయింపులు చేసిన పనులకు అయిన అదనపు ఖర్చులకు ఈ సంవత్సరంలో ప్రారంభించిన కొత్తపనులకు సంబంధించివుందనిఅదనపు ఖర్చున జాబితాను సమర్పిస్తూ ఆర్థిక మంత్రి తెలియజేశారు. అదనపు ఖర్చులకు వివరాలు:

రెవిన్యూ కొతా:—భూమి సిస్తు రు 47, 40, 800, రాష్ట్ర ఆబ్కారీ సుంకాలు రు27, 47. 800, స్టాంపులు రు 1, 6, 800, అడివులు రు 25,36,300 రిజిస్ట్రేషన్ రు 1, 15, 700 మోటారు వాహనముల చట్టం రు 5, 58, 500, విక్రయముల పన్ను, ఇతరపన్నులు సుంకాలు రు 5, 52, 600, నీటిపారుదల రు 43, 97, 200 మంత్రులు, కేంద్ర కార్యాలయ సిబ్బంది రు 57, 29, 400, రాష్ట్ర శాసనసభ రు 26, 94, 100, జిల్లా పరిషత్తుల రు 35,24,200 న్యాయపాలన రు 8,92,700, జైళ్ళు రు 1,98,800, పోలీసు రు 1,51,42,100, విద్య రు 2,77,30,700 వైద్యం రు 51,06,100 ప్రజారోగ్యం రు 29,17,900, వ్యవసాయం, మత్స్యశాఖ రు 57,58,100, పశువైద్యం రు 22,55,800, సహకారము రు 12,43,700, పరిశ్రమలు రు 45,26,000 షెడ్యూలు జాతులు, తరగతుల సంక్షేమం రు 67,29,700, కార్మికులు, కర్మాగారాలు రు 7,45,800, సివిల్ నిర్మాణములు రు 63,26,000, సివిల్ నిర్మాణముల సిబ్బంది, యంత్రపరికరాలు గు 29,84,400, సివిల్ నిర్మాణములకు విరాళాలు రు 32,16,700, విద్యుచ్ఛక్తి రు 45,08,800, రోడ్ రవాణాపథకాల క్రింద జమలు రు 86,18,800, పించనులు రు 76,53,200, వ్రాతసామగ్రి, అచ్చు రు 23,10,800, చిల్లర మల్లర్లు రు 1,01,39,600, సమాజ సంక్షేమ కేంద్రాలు, జాతీయాభివృద్ధికేంద్రాలు, స్థానికాభివృద్ధిపనులు రు 1,50,71,800 మొత్తం రు 15,92,15,300.

ఇతరఖర్చులు: ఇరిగేషన్ మీద పెట్టుబడి రు 1,34,50,800, ప్రజారోగ్యం రు 54,12,800, పరిశ్రమలు అభివృద్ధి రు 35,86,000, రోడ్ రవాణా అభివృద్ధి పథకాలు రు 15,82,000, సివిల్ నిర్మాణములపై పెట్టుబడి రు 1,41,14,500, విద్యుచ్ఛక్తి పథకాలకు పెట్టుబడి రు 36,82,200, ప్రభుత్వ వ్యాపార సంస్థల క్రింద రు 3,72,500 అని దుష్టవ్యయనిధికి కేటాయింపులు రు 20 లక్షలు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఋణాలు, బజానాలు రు 1,32,25,200 మొత్తం రు 11,88,31,400.

"గిరిజనులూ, వెనుకపడిన తరగతుల ప్రజల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం అమలు చేసే పథకాలలో ఒక్కొక్క పథకానికి సగం ఖర్చును కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఆదిలాబాదు, వరంగల్లు జిల్లాల్లోని బహుళార్థసాధక ప్రాజెక్టులకు ఈ పథకం ప్రకారం ఇవ్వవలసిన ధన సహాయాన్ని భారత ప్రభుత్వం ఇచ్చింది. కొన్ని మార్పుల కారణంగా మరికొన్ని పద్దులలో అదనపు మంజూరులు అవసరమైనవి. అటువంటి పద్దులకు ఇది వరకు కేటాయించిన డబ్బులో కొంత మిగిలినది."

"పెట్టుబడి మంజూరులూ, అప్పుల పద్దున అదనంగా అయిన ఖర్చులో కొంతభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సహాయం సద్దుకుపోయినది. సహాయం, అప్పుల రూపాన కేంద్రప్రభుత్వం ధనసహాయమిస్తుంది. దేశమంతటా అమలు జరుగుతున్న గ్రామీణ మంచినీటి సప్లయిపాథకద్వ్య పథకం ఖర్చులో సగం సహాయంగా భారత ప్రభుత్వం ఇస్తుంది. సహకార క్రయవిక్రయ సౌకర్యాల సంఘాలను ఏర్పాటు చేసేందుకు ఆయ్యే పెట్టుబడి ఖర్చుకు భారతప్రభుత్వం అప్పు ఇస్తుంది. విస్తృత సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికీ, కేంద్రసహకార బ్యాంకులకూడా కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. నాగార్జున సాగరం ప్రాజెక్టుకూ, నాటుఏరువుల పథకానికి కేంద్ర ప్రభుత్వం అప్పుఇస్తుంది."

"జరుగుబాటు, అద్వాన్సుల పద్దున ఆదాయం పెరగలేదు. సాధ్యమైనంతవరకూ ఏ ఆర్థిక సంవత్సరంలో తీసుకునే అడ్వాన్సులను ఆ ఆర్థిక సంవత్సరంలోనే చెల్లించడం జరుగుతోంది."

"పైన వివరించిన వాటన్నింటినీ లెక్కలోకి తీసుకుంటే రెవెన్యూ ఖాతాన మొత్తం 185797 వేలు పెరుగుతుంది. పెట్టుబడి అప్పుల పద్దున రు 128783 వేలు ఖర్చు పెరుగుతుంది.

ఈ అదనపుపద్దుల వివరాలిది: 1956 నవంబరు మొదటి తేదీనుంచి 1957మార్చి 31 వరకూ తెలంగాణా ప్రాంతానికి ఇది వరకే ఆమోదించిన ఖర్చు రు 212468 వేలు. ఇందులో ఛార్జిడ్ ఖర్చు రు 32958 వేలు. శాసనసభ ఆమోదించవలసిన ఖర్చు ఇందులో రు 179510 వేలు.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు అదనంగా అవసరమైన ఖర్చు మొత్తం 182786 వేలు. ఇందులో ఛార్జిడ్ మొత్తం రు 89249 వేలు. శాసనసభ ఓటు చేయవలసిన మొత్తం రు 93537 వేలు. అదనపు పద్దుల మొత్తం రు 3,95,254 వేలు; ఇందులో ఛార్జిడ్ మొత్తం రు 1,22,207 వేలు ఓటు చేయవలసిన మొత్తం రు 273047 వేలు."

"తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రతో కలిపివేయడంవల్లనూ, విభిన్నశాఖల మామూలు ఖర్చుల కారణంగానూ ఈ అదనపు పద్దులు అవసరమైనవి."

"ఆర్థిక పరిస్థితి అంత బాగా లేనందువల్ల కొత్తపనుల ప్రతిపాదనలను నిలిపివేయవలసివచ్చినా, ఇదివరకే ప్రారంభించిన పనుల (పెట్టుబడి ఖర్చుకు సంబంధించిన) కొంతమేరకు నిధానంగా జరిపించవలసినదిగానూ 1957 జనవరిలో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. వివిధ శాఖల ప్రధానాధికారులూ ఎంత ప్రయత్నించినా పైన వివరించిన రు 1,82,786 వేల అదనపు ఖర్చు అయినది."

వివిధ పద్దుల క్రిందకు వచ్చే ఈ అదనపు అంచనాలలో పూర్తి రెండు ఛార్జిడ్ పద్దులుకూడ వున్నాయి. రెవిన్యూ కొతా క్రిందకు వచ్చే అదనపు గ్రాంట్ల మొత్తం రు 2 కోట్ల 90 లక్షల 60 వేలు ఛార్జిడ్ ఖర్చుక్రింద పెట్టుబడి కొతా క్రింద రు 10 కోట్ల 6 లక్షల 60 వేలు అప్పులక్రింద అదనముగా రు 1 కోటి 32 లక్షల 25 వేలు ఓటు చేయవలసింది; రు 9 కోట్ల 31 లక్షల 60 వేలు ఓటు చేయనవసరం లేనివుంది.

కాని ఈ పై మొత్తములున్న జట్టుకు కేటాయింపులపై అయిన అదనపు ఖర్చు కాదు. కొత్తపన్నులవిషయంలో గ్రామరక్షాల అభివృద్ధి స్కీము క్రింద భారత ప్రభుత్వం వర్తమాన సంవత్సరానికి రెండులక్షలు కేటాయించింది. రాజ్యాంగసూత్రం 275 క్రింద లక్ష రూపాయలు కొండజాతుల ఉపయోగం కోసం చింతపల్లిలో పశువుల కేంద్రము ఏర్పాటుకు ఇచ్చారు. అరకు, హుకుంపేట బ్లాకులలోని పశ్చాత్పథకాల ప్రాజెక్టులకు రు 6 లక్షలు భారతప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో రు 5 లక్షల 41 వేల ఖర్చును ధరింపుటకు సమాజసంక్షేమ కేంద్ర పరిపాలకులు అంగీకరించారని అన్నారు.

చిత్తూరు మోటార్ కార్మికుల తగాదా పరిష్కారం

మధ్యవర్తుల కృషి ఫలితం: సమ్మె నిర్ణయానికి స్వస్తి

చిత్తూరు, మార్చి 22:

చిత్తూరు మోటారు కార్మిక సంఘం ఈ నెలమొదటి నుంచి సమ్మె జరపడానికి లోగడ యజమానులకు నోటీసు ఇచ్చినది. కొందరు ప్రముఖుల మధ్యవర్తిత్వం ఫలితంగా కార్మికులుసమ్మె విరమించుకున్నారు. జిల్లా హరిజన సేవకసంఘ కార్యదర్శి శ్రీ కె.రామస్వామిఅయ్యంగార్, జిల్లా కాంగ్రెసు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ టి. పాపనన్న, శ్రీ బి. గోవింద రెడ్డిగారలు యజమానులకు, కార్మికులకు మధ్యవర్తిత్వం నెరపి తగాదా పరిష్కారం కావడానికి తోడ్పడ్డారు.

వారి మధ్యవర్తిత్వం ఫలితంగా యజమానులు లోగడ పనినుంచి తొలగించిన 31 మంది కార్మికులను తిరిగి పనిలో చేర్చుకొనడానికి, వారు పని లేకుండా ఉన్న ఈ మధ్య కాలానికి వారికి జీతాలు ఇవ్వడానికి అంగీకరించారు. స్థానిక కార్మిక శాఖాధికారి సమక్షంలో ఈ ఒప్పందం జరిగినది. దానితో చాలకాలంగా యజమానులకు, కార్మికులకు మధ్య ఈ విషయమై ఏర్పడిన తగాయిదా పరిష్కారం అయినది. పరిస్థితి శాంతంగా ఉన్నది. (స్వ.వి.)

భద్రాచలంలో పెన్సిల్ ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

ఫ్యాక్టరీ స్థానాలలో కార్యక్రమాలు తీసుకోవలసినదిగా పోలీసు శాఖకు ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చిందని శ్రీ స్వర్ణవేమయ్య ప్రశ్నకు రాష్ట్రీయ వ్యవహారాల శాఖమంత్రి సమాధానం చెప్పారు. "ఈ ఉత్తరువుల ప్రకారం 1956 లో 866 నుండి మార్చి, 1956 లో 857 మంది మీద ఆరోపణలు జరిగినవి. ఒక్క కృష్ణాజిల్లాలోనే 615 వేలున్నవి." అని మంత్రి అనగా వారిలో కొందరు పడినవారు ఆరుగురేకదా అని ఒక సభ్యుడు అనగా వేరే ప్రశ్నే అడిగితే చెబుతానని మంత్రి అన్నారు.

ప్రతి నెలా జరగకుండా వ్యతిరేక ప్రచారం జరిపిస్తారా అని శ్రీ పుతుంబాక శ్రీరాములు అడుగగా శాసన సభ్యులందరూ వ్యతిరేక ప్రచారం చేస్తే బాగుంటుందని మంత్రి సూచించారు.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని సహకార మంత్రుల సమావేశంలో తీర్మానించారు. మన రాష్ట్రంలో సహకార వ్యవసాయం ఫలితాలు సంతృప్తికరంగా లేవని శ్రీ వల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సహకారశాఖ మంత్రి శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పారు.

సీతానగరం ఆనకట్ట

సీతానగరం ఆనకట్టపని పూర్తి అవుతోంది. దానికింద 4017 ఎకరాలు సాగవుతవని శ్రీ గున్నయ్య ప్రశ్నకు జల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి సమాధానమిచ్చారు.

జాతీయ గీతం పాడిన విద్యార్థి

గుంటూరులోని ఆర్. పి. ఎమ్. పాఠశాలలో జాతీయ గేయం గానం చేసినందుకు ఒక విద్యార్థిని రెండురోజులు నుంచి అధికారులు పంపించివేసిన విషయం నిజమేనని ఆ అధికారులపై ఎటువంటి చర్యా తీసుకోలేదనీ శ్రీ వల్లంకి విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు విద్యాశాఖమంత్రి చెప్పారు. జాతీయ భావాలకు ఆ పాఠశాల అధికారులు వ్యతిరేకులు. క్రైస్తవ మతబోధ పాఠశాలకు పోవలేదన్న కసితో ఆ విద్యార్థిని అధికారులు అట్లా శిక్షించారని తమకు తెలియదని, ఈ వ్యవహారం మళ్ళీ జరగకుండా జరిపించ నవసరం లేదనికూడా మంత్రి చెప్పారు.

కర్నూలు వైద్య కళాశాల

కర్నూలులో వైద్యకళాశాల జూలైనుంచి పని ప్రారంభిస్తుందనీ, రు 102 లక్షలు పెట్టుబడి ఖర్చూ, రు 18 లక్షల వార్షిక ఖర్చూ అవుతవని శ్రీ పి. గోపాల కృష్ణారెడ్డి ప్రశ్నకు వైద్యశాఖ మంత్రి జవాబిచ్చారు.

జిల్లా సలహాసంఘాల రద్దు

గత డిసెంబరు 10 నుంచీ జిల్లా సలహా సంఘాలు రద్దు అయినవని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు స్థానిక పరిపాలనా శాఖమంత్రి జవాబు చెప్పారు. వాటిని పునరుద్ధరించే సంగతిని ఆలోచించలేదని ఇతర ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

రాజభవనం

రాజభవనం నిర్మాణంలో కొద్ది మార్పులు జరిగినవిగానీ పెద్దమార్పు లేమీ జరగలేదని శ్రీ ఎమ్. బుచ్చయ్య ప్రశ్నకు భవనాలశాఖ మంత్రి సమాధానం చెప్పారు. రు 10 లక్షల ఖర్చుతో రాజభవనం నీబ్బందికి ఇళ్ళను కట్టిస్తున్నామని శ్రీ సుందరయ్య అడిగిన ఉపప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

రాజధానిలో రిక్షాలు

సికింద్రాబాదులో రిక్షాలులేవు హైదరాబాదులో క్రమంగా వాటిని రద్దుచేసే ఉద్దేశంతో కొత్త రిక్షాలకు అనుమతులను ఇవ్వడంలేదని శ్రీ గోపాల కృష్ణారెడ్డి ప్రశ్నకు రాష్ట్రీయ వ్యవహారాల శాఖమంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ సుందరయ్య:- ఏదో వృత్తి చేసుకుని బతికేవారిని అవృత్తినుంచి తొలగించి కడుపు మాడగొట్టడం మంచిదని ప్రభుత్వం భావిస్తున్నదా?

మంత్రి:- కొత్త సంస్కరణ ప్రవేశపెడితే కొంత కష్టం తప్పదు. ఆ విధంగానూ మద్యనిషేధ విధానాన్ని అమలు చేయలేక పోయినాళ్ళం. మాజీ గీత పనివారందరికీ వృత్తిదొరికే దాకా మద్యనిషేధం అమల్లోకి వచ్చి ఉండేదా?

శ్రీ అయ్యపురెడ్డి: గుత్తదారు లేకుండా సొంత రిక్షాలవాళ్లకు ప్రోత్సాహమిస్తారా?

సభాపతి: అసలే రిక్షాలను తీసేసే ప్రయత్నం మధ్య యీ మార్పు దేనికి?

శ్రీ పుతుంబాక శ్రీరాములు: ఇద్దరు కూర్చోడానికి వీలుగా రిక్షాలను పెద్దవిగా తయారుచేయిస్తారా?

శ్రీ కళా వెంకటరావు: గౌరవ సభ్యుడు బలిసిన తరువాత అట్లాగే చెయిద్దాం. (నవ్వు)

శ్రీ గున్నయ్య: ఇద్దరు కూర్చోడానికి వీలుగా రిక్షాలను తయారుచేయిస్తారా!

మంత్రి: ఒకర్ని కూర్చోపెట్టే రిక్షాలాగడమే మంచిదికాదు అంటుంటే, ఇద్దరు అంటారేమిటి? ఏదో అత్యావసర పరిస్థితిలో తప్ప ఇద్దరు ఎక్కకూడదు.

గనుల ఇంజనీరింగ్ శిక్షణ

గనుల ఇంజనీరింగ్‌లో శిక్షణా ద్రంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలను విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘం నిర్ణయించిందని విద్యాశాఖ మంత్రి చెప్పారు. ఆ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ తరగతి చదువుతున్న విద్యార్థులనుంచి గనుల ఇంజనీరింగ్ శిక్షణకు కావలసిన విద్యార్థులను తీసుకుంటారని కూడా మంత్రి చెప్పారు.

కాశ్మీర్ వల్లనే పాక్ భారత విరోధం

అధ్యక్షుడు మీర్జా ప్రకటన

కరాచీ, మార్చి 23: కాశ్మీర్ పట్ల భారతదేశం తన వైఖరిని మార్చుకోకపోతే పాకిస్తాన్ భారతదేశాల మధ్య వ్యవహారాలు మరింత చెడిపోగలవని, పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఇస్కందర్ మీర్జా ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంలో రేడియో ప్రసంగంలో హెచ్చరించారు.

కాశ్మీరు సమస్య జనవాక్య నిర్ధారణ ద్వారా పరిష్కారమైతే, అమెరికా కనడాల మాదిరే భారత పాకిస్తాన్‌లు అత్యంత సన్నిహిత మైత్రి సహకారాలతో వ్యవహరించవచ్చునని శ్రీ మీర్జా అన్నారు.

అటు సూయజ్‌ను ఇటు పాడిచినా సరే కాశ్మీరు సమస్య పాకిస్తాన్ వదిలి పెట్టబన్నారు.

కాశ్మీరు సమస్య ఊబిలో చిక్కుకున్నప్పుడు ప్రస్తుత కరాచీ ప్రభుత్వం యుద్ధంగా విదేశాంగమంత్రి శ్రీ నూన్ ఉద్దరించినందుకు వారిని శ్రీ మీర్జా అభినందించారు.

రాజ్యాంగ సంస్కరణ

శ్రీ మీర్జా తమ ప్రసంగంలో పాకిస్తాన్ రాజ్యాంగాన్ని సవరణ చేయవచ్చునని సూచనప్రాయంగా తెలిపారు. బ్రిటిష్ పార్లమెంటరీపద్ధతిలో తయారుచేసిన ఈ రాజ్యాంగాన్ని సవరణచేసి, అమెరికన్ విధానాన్ని అనుసరించే విషయాన్ని ప్రజలు ఆలోచించాలి అని శ్రీ మీర్జా అన్నారు.

వార్షికోత్సవ సందర్భంలో జెట్ విమానాలు, టాంకులు, టాంకు విధ్వంసక ఫిరంగులు మొదలైనవి ఇవాళ ప్రదర్శితమైనాయి. ఎవరివల్ల దురాక్రమణ జరిగినా ఓడించగలశక్తి ఈనాడు పాకిస్తాన్‌కు ఉన్నదని శ్రీ మీర్జా సైనికాభివందనం స్వీకరిస్తూ అన్నారు.

కమ్యూనిజంకంటె తటస్థవాదం ముప్పు

పాకిస్తాన్‌కు ఈనాడు కమ్యూనిజంకంటె తటస్థవాదంవల్లనే ఎక్కువ ముప్పు ఉన్నదని పాకిస్తాన్ సమాచార శాఖ మంత్రి సర్దార్ అమీర్ అజం ఖాన్ అన్నారు.

కమ్యూనిజం బలపడ్డానికి కమ్యూనిస్టులుచేస్తూ లేకపోయినపనినిసైతం ఇట్టే చేశారని వీరన్నారు.

తటస్థవర్గం అనేది పేరుకే తటస్థం కాని వాస్తవానికి కమ్యూనిజానికి అది మిత్రవర్గం అన్నారు.

ముస్లింలీగ్ ఇవాళ కరాచీలో ఏర్పాటుచేసిన బహిరంగసభ పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని తిరిగినెలకొల్పాలంటూ ఒక తీర్మానం చేసింది.

విరాళాలుగా మారిన ఋణాలు

కృష్ణమాచారి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23: కొన్ని సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన ఋణాలను విరాళాలుగానే పేర్కొనవచ్చునని లోక్‌సభలో ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి తెలిపారు. ఎందుచేతనంటే, ఈ ఋణాలను తీసికొన్న కొన్ని సంస్థలు తిరిగి బాకీని చెల్లిస్తాయనే నమ్మకం లేదట.

ఇందుకు ఆయన ఓ ఉదాహరణ కూడా చెప్పారు. "ఒక సంస్థకు 20 లక్షల రూపాయల విరాళం ఈయమని ఒక శాఖ సిఫార్సుచేస్తూ, కాగితాలను పంపించింది. ఆ కాగితాల వన్నిటినీ తిరగవేసి చూస్తే, ఆ సంస్థకున్న ఆస్తి విలువ 14 లక్షల రూపాయలని తెలిసింది. మరో విచిత్రం ఏమంటే ఈ సంస్థ ఇదివరకే ప్రభుత్వానికి 44 లక్షల 37 వేల రూపాయలు ఇవ్వవలసి ఉందని కూడా ఈ కాగితాలలో ఉంది. ఈ 44 లక్షలలోనూ అప్పుడే 30 లక్షల రూపాయలను ఆ సంస్థ వృథాగా ఖర్చు చేసింది. తిరిగి ఈ సంస్థకు మరో ఇరవై లక్షల రూపాయలు కావాలట."

పశ్చిమ జర్మనీ రష్యా వ్యాపార రాయబారాలు

మాస్కో, మార్చి 23: పశ్చిమ జర్మనీ రష్యాల మధ్య వ్యాపారసంధి కుదుర్చుకోడానికి వచ్చేమాసం మాస్కోలో కానీ బాన్‌లో కానీ రాయబారాలు ప్రారంభించాలని రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్ పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ అడీనావర్ ఒక లేఖలో ప్రతిపాదించారు.

ఇటీవల పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి వాన్ బ్రెంటానో రష్యాపట్ల చేస్తున్న విమర్శలను శ్రీ బుల్గానిన్ ఈ లేఖలో గుర్తుకు తెచ్చారు.

తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని ఇంతవరకూ పశ్చిమజర్మనీ గుర్తించనందుకు విచారం వెలిబుచ్చుతూ ఈ ఉభయ ప్రభుత్వాల మధ్యాఅంగీకారం కుదిరితే కాని జర్మనీ ఏకీకరణ సాధ్యంకాదని శ్రీ బుల్గానిన్ అన్నారు.

రాయబారాలూ బెదిరింపులూ

ఈజిప్టుతో పాశ్చాత్య రాజ్యాల వ్యవహారం

కైరో, మార్చి 23: ఒక వంక ఈజిప్టును నూయజ్ గాజాప్రాంతాలలో తన హక్కులను అనుభవించుకోకుండా అడ్డుకొంటూ మరొకవంక పాశ్చాత్య రాజ్యాలు నాసర్‌ను లొంగదియ్యాలనే ఉద్దేశంతో బెదిరింపులు పాల్పడుతున్నాయి.

శ్రీ హామర్‌షెల్డ్ ఇవాళ రాత్రి రెండోసారి ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో దీర్ఘ సమావేశాలు జరిపారు. ఇవాళ సమావేశంలో ఈజిప్టు విదేశాంగ మంత్రి శ్రీ ఫౌజీ, సమితి ఉపకార్యదర్శి శ్రీ బంచీకూడా పాల్గొన్నారు.

ఇదివరకే శ్రీ హామర్‌షెల్డ్ మళ్ళీ శ్రీ నాసర్‌ను కలుసుకుంటూనే లేదో తెలియదు.

కైరోలో చర్చల వివరాలు మాత్రం ఎప్పటికప్పుడు బెర్లిన్‌దాకా చర్చలు పాగిస్తున్న అమెరికా అధ్యక్షునికీ, బ్రిటిష్ ప్రధానికీ అందుతున్నాయి. కైరోలోని అమెరికా రాయబారి శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకుంటూనే ఉన్నారు.

సైప్రస్‌లో ప్రెంచి జెట్ విమానబలం

శ్రీ హామర్‌షెల్డ్ ద్వారా నూయజ్, గాజా, అకాబాలను గురించి "రాజీ ప్రతిపాదనలు" అంటూ కొన్నిటిని ఈజిప్టుకు అందచేసినా అమెరికా, నాసర్‌ను లొంగదియ్యాలనే ఉద్దేశంతో అవసరమైతే నూయజ్ కాలవను బహిష్కరించడానికి టర్కీలమీదుగా పెట్రోల్ రవాణాగొట్టాలు నిర్మించాలని బ్రిటనుతో ఒప్పందం చేసుకొంది.

ఈ మూడు ఈజిప్టుతో యుద్ధానికి దిగితే ఇజ్రేల్‌కు విమానాలుపంపి సహాయం చెయ్యగలదని ఫ్రాన్స్ వాగ్దానం ఇచ్చిందని పారిస్‌లో వార్తలు పొక్కాయి అప్పుడే ఫ్రెంచి జెట్ విమానాలు దిగాయట.

గాజాను సమితిసైన్యం అధీనంలో ఉంచి, ఇజ్రేల్‌తో ఒప్పందానికి ఈజిప్టు ఒప్పుకోకపోతే, సమితి సైన్యం నుంచి తమ పటాలాలను ఉపసంహరించుకుంటారని కెనడా విదేశమంత్రి శ్రీ లెస్టర్ పియర్సన్ ఇటీవల బెదిరించారు.

ఇది చాలవన్నట్లు, 'అమెరికా బాగ్దాద్ కూటం సైనిక సంఘంలో చేరడానికి ఒప్పుకుంది.

నీటినిబట్టిమాత్రమే ఈ బెదిరింపుల మూలంగా కైరో రాయబారాలు సక్రమంగా సాగుతాయా అని సందేహం వ్యాపిస్తోంది.

గాజా సమస్యకంటె నూయజ్ రవాణాసుంకాల చెల్లింపు నూయజ్‌పై అధికారం పెద్దసమస్యలైనట్లు పాశ్చాత్య రాజ్యాలు నూటాడుతున్నాయి. నూయజ్ రవాణాసుంకాలను ఎలాగైనాసరే ఈజిప్టుకు దక్కకుండా చెయ్యాలని పట్టుదలతో ఉన్నాయి.

అందువల్ల సుంకాలను మొత్తంగా ఈజిప్టు వసూలు చెయ్యవచ్చునని, వసూలుచేసిన మొత్తంలో నగం ప్రపంచ బ్యాంకుకు ఇవ్వాలని శ్రీ హామర్‌షెల్డ్ ఒక రాజీ ప్రతిపాదనకు శ్రీ నాసర్‌తో చర్చించారని తెలుస్తున్నది.

ఇజ్రేల్ సరిహద్దులలోకూడా సమితి సైన్యాలను ఉంచాలనే ప్రతిపాదనపై ఇజ్రేల్ ప్రభుత్వంతో చర్చలకు శ్రీ హామర్‌షెల్డ్ జెరూసలెం వెళ్ళవచ్చునని తెలుస్తున్నది. కాని యింకా ఏది నిర్ధారణగా తెలియలేదు.

నూయజ్ కాలువలో ఇవాళనుంచి 2500 టన్నుల నౌకలుగూడా ప్రయాణము చెయ్యవచ్చునని ఈజిప్షియన్ నూయజ్ సంస్థ అధికారులు ప్రకటించారు.

ఇంతవరకూ నూయజ్‌లో ప్రయాణము చేసిన నౌకలన్నీ ఈజిప్టుకే చెల్లించాయి.

సమితి సైన్యంలో దాదాపు సగం వరకూ గాజా - ఇజ్రేల్ సరిహద్దులకు చేరాయని సమితి సైనిక కార్యాలయ అధికారి చెప్పారు. ఈజిప్షియన్ సైనికులెవరూ గాజా ప్రాంతం ప్రవేశించలేదు.

నిన్న రోజంతా ఇజ్రేల్ గాజా పరిహద్దు పాయింటువద్ద సమితి సైనికోద్యోగులు మంగళవారాలను తీసేస్తూనే వున్నారు.

ఇక్కడ అసేకం మంగళవారులు కనపడ్డాయట. వీనిలో కొన్ని 1947-48 సంవత్సరాల సమయంలో పెట్టినవికూడ ఉన్నాయట.

బాగ్దాద్ సంఘంలో అమెరికా సభ్యత్వం

లండన్, మార్చి 23: అమెరికా బాగ్దాద్ కూటం సైనిక సంఘంలో చేరడానికి సమ్మతిస్తూ, కూటంలో చేరకపోడానికి కమ్యూనిస్టు గురాక్రమణ నిరోధానికేకాని ఇతర విషయాలలో తలదూర్చరాదనే నిర్ణయమే కారణంగా చెప్పడం, ఇజ్రేల్ భారతదేశాలను తృప్తిపరచడానికి అని లండన్ పత్రికలు వ్యాఖ్యానించాయి.

బెర్మూడాలో అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, ఇవాళ అణ్వస్త్రాలు, స్వయంచోదిత అస్త్రాలు; రాకెట్లు మొదలైనవానిని గురించి రహస్య చర్చలు జరిపారు. ఉత్తరాఫ్రికా సమస్యలను కూడా చర్చించారు.

యుద్ధ విరామసంధి రద్దుకారాదు

కైరో, మార్చి 24: ఇజ్రేల్ ఈజిప్టులు ఇదివరలో చేసుకున్న యుద్ధ విరామసంధి అమల్లో ఉన్నట్లే భావించాలనీ, ఆ సంధి ద్వారా అయితేనే పశ్చిమాసియా సమస్యలన్నీ పరిష్కారం కావలసనీ సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ అభిప్రాయపడుతున్నట్లు, సమితి అధికారి ఒకరు తెలియపరిచారు.

శ్రీ హామర్‌షెల్డ్ చర్చలు ఫలించాయనీ, పశ్చిమాసియా సమస్యలను వారొక్కరే పరిష్కరించగలరనీ ఈ అధికారి అన్నారు.

పశ్చిమ ఆసియాస్థితి క్లిష్టమే

కార్యవర్గానికి నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ మార్చి 23: ప్రపంచ పరిస్థితి ముఖ్యంగా పశ్చిమాసియా పరిస్థితి క్లిష్టంగానే వున్నదని ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నేరు కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితులు ఉపన్యసిస్తూ చెప్పారు. జాగ్రత్త కూటమి సైనిక శాఖలలో చేరడానికి అమెరికా నిస్సాయించిన సంగతి ప్రస్తావించారని తెలిసింది.

కాశ్మీరుపై భారత ప్రభుత్వ వైఖరిని చివరిసారి పార్లమెంటులో తాము చేసిన ప్రసంగ సారాంశాన్ని చెప్పారు కేవు శ్రీ జారింగ్‌ను కలుసుకుంటూ మన్నారు.

మహారాష్ట్ర ఫలితాల సమీక్ష

నేటి సమావేశంలో మహారాష్ట్రలో కాంగ్రెసు దెబ్బతిన్న పరిస్థితులను తీవ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది.

మహారాష్ట్ర కాంగ్రెసు ప్రముఖ నాయకుడు శ్రీ దేవగిరికర్ ప్రసంగిస్తూ ద్విభాషా రాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకించి పనిచేస్తుందనికి తగిన వివరించి నచ్చజెప్పడానికి తగిన వ్యవధి లేక పోవడం, కొన్నిచోట్ల గురించి విచారణలు జరపక పోవడం, వల్ల ప్రతిపక్షాలు పాకు చేసుకుని జనాన్ని రెచ్చగొట్టాయని చెప్పారని తెలిసింది.

కామన్వెల్తు రాజ్యాల వైఖరి

లండన్, మార్చి 22: బ్రిటిష్ సరకుల విషయంలో క్రొత్తగా 'ఇంపీరియల్ ప్రిఫరెన్సులు' (ఎగుమతి సౌకర్యాలు) ఇవ్వడానికి తాము అనుకూలంగా లేనట్లు కామన్వెల్తు దేశాల ప్రభుత్వాలు స్పష్టపరచినవని బ్రిటిష్ ప్రభుత్వ వాణిజ్య శాఖామంత్రి సర్ డేవిడ్ ఎక్లిస్ నేడు ప్రకటించారు.

లండన్‌లో కన్సర్వేటివ్ పార్టీ కేంద్ర మండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా చెప్పారు: "ఇంపీరియల్ ప్రిఫరెన్సులు విస్తృతం చేయడానికి లోగడ ఉన్నన్ని అవకాశాలు ఈనాడులేవు. కామన్వెల్తు దేశాలు ఇప్పుడు సరకులు ఉత్పత్తి చేస్తున్నవి. ఆ దేశాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నవి. వాటికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ఆదేశాల ప్రభుత్వాలమీద ఉన్నది. ఈనాడు బ్రిటిష్ సరకులకు ఉన్న ప్రిఫరెన్సులు ఇకముందు కూడా కొనసాగుతుందని మాత్రమే మనం ఆశించవచ్చు."

భారత్‌కు ఆస్ట్రేలియా వాణిజ్య ప్రతినిధులరాక

కాన్బెర్రా, మార్చి 22: భారత, సింహళ దేశాలలో పర్యటించేందుకు 33 మందిగల ఆస్ట్రేలియా వాణిజ్య ప్రతినిధివర్గం సిడ్నీనుండి బయలుదేరింది. ఈ సంఘంలో లిప్‌స్టిక్‌నుండి సిమెంటు పరిశ్రమలవరకూ సంబంధించిన సభ్యులు ఉన్నారు. ఇంతమందితో ఇదివరకెన్నడూ ఆస్ట్రేలియా వాణిజ్య ప్రతినిధివర్గం బయలు దేరలేదట.

బ్రిటన్‌లో 10 లక్షలమంది కార్మికుల సమ్మె

లండన్, మార్చి 23: ఇంజనీరింగు కర్మాగారాలకు సంబంధించిన 10లక్షలమంది కార్మికులు బ్రిటను అంతటా ఇవాళ సమ్మెప్రారంభించారు. దీనితో ఇవాళ అనేక కర్మాగారాలు కొన్ని విమాన నిర్మాణ కర్మాగారాలతోసహా స్తంభించిపోయాయి.

ధరలు విపరీతంగా పెరిగిపోయినందువల్ల వీరు తమ వేతనాలను 10% పెంచాలని అడుగుతున్నారు.

ఓడ నిర్మాణ కేంద్రాలూ రేవుల కార్మికులు ఇటీవల ఇలాగే సమ్మెచేసి వేతనాలలో వృద్ధి సాధించారు.

ధనంపట్ల అలసభావం; నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, మార్చి 23: ధనంపట్ల కొంతి అలసభావం అలవాటు చేసుకోడం నుంచిదని శ్రీ నెహ్రూ ఇవాళ వ్యాపారులకు హితవు చెప్పారు.

ధనం అనేది ఈ ప్రపంచంలో ఎంతో బాధాకరమైనది. కాని అన్నిటిలోకీ దానంతటి అప్రధాన విషయం ఇంకోటిలేదు. ధనంపట్ల కొంతి అలసభావం అలవర్చుకోడం చాలా మంచిది. అంటే ధనంకల వారిపట్ల ఆ భావం అలవర్చుకోవాలనికాదు. దుర్వినియోగం చేసేవారిపట్ల అది తప్పదనుకోండి. కాని ఒకరికి ధనంకంటె మనుష్యులే లెక్కలోకి రావాలి, అని శ్రీ నెహ్రూ అన్నారు.

దక్షిణ రైల్వేలో నయాపైసా ప్రచారం

మద్రాసు, మార్చి 23: దక్షిణరైల్వే అధికారులు ఏప్రిల్ 1వ తేదీనుంచి అనులులోకి వచ్చేనయాపైసా నాణెములు ఉభయపార్శ్వములు చిత్రాలు, యిప్పటి నాణెములకు కొత్త నాణెములలో మార్పులెక్కలు మొదలైనవివరాలుగల ప్రకటనా పత్రం ముద్రించి ప్రజలకు ఉచితముగా యిస్తారు. ఈపత్రంలో ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులో రాగల కొత్త రూపాయి చిత్రంకూడా ఉంటుంది. రైల్వేప్రయాణీకులు టికెట్లసొమ్ము యిప్పటినాణెములలోగాని నయాపైసా నాణెములలోగాని చెల్లించవచ్చును. మినులుసెబ్బు నాపాసు నయాపైసా నాణెముల లెక్కప్రకారం యివ్వడం జరుగుతుంది.

4 ధనస్వీకార బిల్లులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 23: రైల్వే, కరణ, వాణిజ్యరంగాలకు సంబంధించిన నాలుగు ధనస్వీకారబిల్లులను (అప్రోప్రియేషన్ బిల్లు) లోక్‌సభ ఆమోదించింది.

కేరళ ఫలితాల ప్రకటన పూర్తి

పార్టీల బలాబలాలు

త్రివేంద్రం, మార్చి 23: పాన్నాని నియోజకవర్గ ఫలితాలుఇప్పుడు ప్రకటించారు. జనరల్ స్థానానికి కమ్యూనిస్టు, రిజర్వ్ స్థానానికి కాంగ్రెసు, ఎన్నికైనారు. ఇరువురు రిజర్వ్ స్థానానికి అభ్యర్థి పత్రాలు దాఖలు చేసివున్నారు. అందరికంటె పిరిచ్చికి ఎక్కువ వోట్లు వచ్చినందున, వీరు ఎన్నికైనట్లు ప్రకటించారు.

గెలుపొందిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కుట్టన్ ఎలియత్ తరువాయి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కుట్టన్ యిరక్కల యన్.

వీరితో కలుపుకుంటే పార్టీల పరిస్థితి ఇలా వున్నది.

కాంగ్రెసు 43, కమ్యూనిస్టు 60, ప్రజాసోషలిస్టు 9, ముస్లింలీగు 8, స్వతంత్రులు 6.

కేరళలో ఇప్పుడుకమ్యూనిస్టుపార్టీకే సంఖ్యాబలం వున్నది. సగానికి మూడు స్థానాలుమాత్రమే తక్కువ. ఐదుగురు స్వతంత్రులు తోడ్పాటు పిరికి వున్నది. జనవరి ఏప్రిల్ మొదటివారంలోనే కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడవచ్చు. ఐక్య సంఘటన ఏర్పాటు కాన ప్రతిపక్షానికి కమ్యూనిస్టులు విడిగా పోటీచేసి అందరికంటె ఎక్కువ స్థానాలు సంపాదించుకోవడం గమనార్హం. ఇదివరకు రెండుసార్లు రెండవ పెద్దాపక్షంగా వుండిన పార్టీయా సారియా ప్రథమస్థానం అందుకో గలగడం విశేషం. మొత్తం 100 స్థానాలకు పోటీచేసి 60 స్థానాలను గెల్చుకున్నారు. వోట్లు 2059548 వచ్చాయి. అనగా నూరింట 35 వంతులు వచ్చాయి. కాంగ్రెసు 124 స్థానాలకు పోటీచేసి 43 మాత్రమే గెల్చుకోగలిగింది. అయితే వోట్లు 2210251 వచ్చాయి. అంటే నూరింట 37 వంతులకుపైగా వచ్చాయి. గత ఎన్నికలతో పోల్చితే ఇది తక్కువే.

ఇతర అతివాదపక్షాల నిర్మూలన

ఈ సారి బాగా దెబ్బతిన్న పక్షాలు ప్రజాసోషలిస్టు, రివల్యూషనరీ సోషలిస్టుపక్షాలు. 62 స్థానాలకు పోటీచేసిన ప్రజాసోషలిస్టులు 9 స్థానాలు మాత్రం గెల్చుకున్నారు. వోట్లు 628927 వచ్చాయి. అంటే నూటికి 10.6 వంతులు.

ఇక నామరూపాలు లేకుండా పోయినది రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ. ఇది పోటీచేసిన 28 స్థానాలను కోల్పోయింది. 22 వోట్ల ధరావతులను గోల్పోయింది. వచ్చినవోట్లు 188553.

ముస్లింలీగు బలం మాత్రం అలాగే వున్నది. మలబారు ఇంకొదానికి స్థావరమే. ఒక్కమంజేరి నియోజకవర్గం మాత్రమే కాంగ్రెసు వశం చేసుకోగలిగింది.

స్వతంత్రులను లెఖ్ఖచెయ్యలేదు

స్వతంత్రులకు కూడా యీసారి ఎక్కువ ప్రాధాన్యమివ్వలేదు. గెలిచిన 6 గురిలోను 5 గురు కమ్యూనిస్టులతోడ్పాటుతో గెలిచారు. ఒకరు పోటీలేకుండా ఎన్నికైనారు. 30 మందికి ధరావతుపోయింది. వీరందరికీ వచ్చిన వోట్లు 47 6402.

త్రిచూర్ జిల్లా యీసారి కమ్యూనిస్టులకు అనుకూలంగా తిరిగినా వోట్టాయం జిల్లాలో వారికి అంతగా ప్రవేశం లభించలేదు. కిల్వస్ జిల్లా 19 మంది కమ్యూనిస్టులను ఎన్నుకున్నది.

మలబార్ కలయిక కమ్యూనిస్టులకు బలం

మలబార్‌ను తిరుకొచ్చితో కలిపి సంపూర్ణ కేరళ నిర్మాణం జరిపించడంతో కమ్యూనిస్టుల బలం బాగా పెరిగింది. ఈ జిల్లాలో 20 స్థానాలను వీరు గెల్చుకున్నారు. త్రివేంద్రం జిల్లాలోని 11 స్థానాలలో ఒక్కటి మాత్రమే కాంగ్రెసుకు లభించింది. ఐదుగురు ధరావతు కూడా పోగొట్టుకున్నారు.

కేరళలో మొత్తం వోటర్లసంఖ్య 7493 624. వోలయినవి 5900 689. బిటిలో చెల్లనివి 62085.

దక్షిణ రైల్వేలో నయాపైసా ప్రచారం

మద్రాసు, మార్చి 23: దక్షిణరైల్వే అధికారులు ఏప్రిల్ 1వ తేదీనుంచి అనులులోకి వచ్చేనయాపైసా నాణెములు ఉభయపార్శ్వములు చిత్రాలు, యిప్పటి నాణెములకు కొత్త నాణెములలో మార్పులెక్కలు మొదలైనవివరాలుగల ప్రకటనా పత్రం ముద్రించి ప్రజలకు ఉచితముగా యిస్తారు. ఈపత్రంలో ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులో రాగల కొత్త రూపాయి చిత్రంకూడా ఉంటుంది. రైల్వేప్రయాణీకులు టికెట్లసొమ్ము యిప్పటినాణెములలోగాని నయాపైసా నాణెములలోగాని చెల్లించవచ్చును. మినులుసెబ్బు నాపాసు నయాపైసా నాణెముల లెక్కప్రకారం యివ్వడం జరుగుతుంది.

పంజాబ్‌లో మంత్రిమార్పు

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు విజయాలు

బొంబాయి, మార్చి 23: పంజాబ్‌లో ప్రజాసోషలిస్టు అభ్యర్థిగా బామ్‌హేంద్ర సింగ్‌తో ఘనమగు 11 వేల వోట్ల తేడాతో ఓడిపోయారు. సుకందేవ్‌సింగ్ నియోజకవర్గంలోని జనరల్ స్థానానికి ఈయన శాసనసభకు పోటీచేశారు. భూస్వాములు, కులమతవాగులు చేసిన దుష్ప్రచారం వల్ల తాము ఓడిపోవలసి వచ్చిందని శ్రీ బ్రిజ్‌భాన్ అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఊహించిన ప్రకటించిన 13 స్థానాల ఫలితాలలోను 10 స్థానాలను కాంగ్రెస్ వశంచేసికొంది. తిక్కిన 8 స్థానాల ఫలితాలను ప్రకటించవలసి వుంది. మొత్తం 252 స్థానాలలోను ఇంతవరకు కాంగ్రెసు పక్షానికి 141, కమ్యూనిస్టులకు 43, ప్రజాసోషలిస్టులకు 21, ఫార్వర్డుబ్లాక్‌కు 7, లోక్‌సేవక్ సంఘ్ 6, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ 3, మార్క్సిస్ ఫార్వర్డుబ్లాక్‌కు 2, సోషలిస్ట్ యూనిటీసెంటర్‌కు 2, స్వతంత్రులకు 11 స్థానాలు వచ్చాయి.

అటవీశాఖామంత్రి శ్రీ హేంచంద్ర నాస్కర్, వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ రఫీయుద్దీన్ అహమ్మద్ తిరిగి శాసనసభకు ఎన్నికయ్యారు.

ప్రజాసోషలిస్ట్ నాయకుడు శ్రీ సుధీర్ రాయ్‌చౌదరి కాంగ్రెసు అభ్యర్థిపై 9,341 ఓట్లతేడాతో నెగ్గారు.

13 శాసనసభలలోనూ ప్రత్యర్థులసంఖ్య 1003

దేశంలోని 13 రాష్ట్రాల శాసనసభలకూ శనివారం రాత్రివరకూ మొత్తం 2861 స్థానాల ఫలితాలను ప్రకటించారు. వీ

ఏ విషయంపైనా మనం తగాదాలు పెంచుకోవద్దు

ఉన్న కష్టాలు తరించడానికి కలసి పనిచేయాలని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 23: రాష్ట్రాలనుగురించి భాషలను గురించి తగాదాలు వద్దు: స్వేచ్ఛావ్యాపారం, సోషలిజాలను గురించిన తగాదాలు అంతకంటే వద్దు. ఇవికాకుండా దేశంలో ఎన్నో కష్టాలు వున్నాయి. ఈ అన్నికష్టాలను గడిచి, విజయంతో బయటపడ్డానికి అందరం కలిసి కృషి చేద్దాం; అందు కోసం మన అన్నిశక్తులను వినియోగిద్దాం" అంటూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు భారతీయ వర్తక వాణిజ్య పారిశ్రామిక సంఘాలుల ఫెడరేషన్ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

ఈ ప్రసంగంలో శ్రీ నెహ్రూ భారతీయులను ఆత్మగౌరవం అధికంగాగల ప్రజలనుగా వర్ణించారు. అందువల్ల ఎన్ని కష్టాలు వచ్చినా, మనం వాటిని అధిగమించగలం అన్నారు. మనలో పరిస్థితులనుచూచి భయపడిపోయే లక్షణంలేదు. అవి అంతరంగికమైనవికానీయండి; బాహిరమైనవికానీయండి; ఆ కష్టాలను మనం దాటి, విజయాన్ని సాధిస్తాము. ఈ భారం మన మీద వుంది. ఏదివైనా, దాన్ని మనం నిర్వహించాలి" అన్నారు.

ఈ సమాఖ్య ఈ సభకు మంత్రులు, పార్లమెంటు, సభ్యులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, విదేశీ రాయబారులు హాజరైనారు. శ్రీ నెహ్రూ ఈ తమ ప్రసంగంలో ఈశాన్య భారత భూభాగంలో బయటపడ్డ అణుధాతు గర్భాలను గూర్చి మాట్లాడారు. ఒక విధంగా ఇవి కన్నింకడం మంచి సంగతి. ఇవి చాలా విలువైనవి. మనకు ఇది అవసరం. అందువల్ల ఇది మంచిది. ఇంకోవిధంగా ఇవి ఒక భారం; వీటివల్ల మనం చిక్కుల్లో పడే అవకాశం వుంది. అభునాతన జీవితం అతి జటిలమైంది. ఎంతో సంక్లిష్టమైంది. వీటి అన్నింటిని మనం మారుతున్న ప్రపంచం దృష్ట్యా ఆలోచించాలి.

"దేశంలో సాంకేతిక నిపుణులు, యాజమానికవ్యవహారాలు తెలిసినవాళ్లు తక్కువగా వున్నారు. వీరిని వినియోగించుకోవడం, ప్రభుత్వము వణిక్కులు, ఒకరితో ఒకరు సహకరించుకుంటూ వుండాలి. అనుభవజ్ఞులు ప్రభుత్వానికి కావాలి. మీకు వారిసేవ లభించకుండ పోయ్యాలన్నది. మా భావంకాదు. అయితే వారితో మాకు పని వుంటుంది. అందుచేత మీ రూ, మేము, ఏదో ప్రపంచం ఏర్పాటుచేసుకొని, పని చేసుకోవలసి వుంటుంది. మాఅవసరాలు అధికంగా వున్నప్పుడు, మీ తో మాట్లాడి, మీ దగ్గర పనిచేస్తున్నవారిని, మా దగ్గర చేర్చుకుంటాము. మీకు అవసరం కలిగినప్పుడు, మీరు అట్లాగే చెయ్యవచ్చు. ఇందులో ముఖ్యమైన ఒక్కటే వుంది. సుశిక్షితులు దేశానికి చాలామంది కావాలి. వ్యాపార పారిశ్రామిక రంగంలో స్వేచ్ఛ అనేది మంచిదే; కాని ఇదొక సిద్ధాంతంగానో విశిష్ట వ్యవస్థగానో సెప్పడిచేసి చెప్పడం మాత్రం మంచిది కాదని శ్రీ నెహ్రూ అన్నారు. అలా చెయ్యడం ప్రజలను మోసగించడమే. 37 కోట్లమంది ప్రజలను స్వేచ్ఛా వ్యాపార మార్గంలో ఎలా నడిపించడం?

పందొమ్మిదో శతాబ్దపు ఆలోచనలు ఈనాడు పనిచెయ్యవు. ఇతర దేశాల అనుభవాన్నిబట్టి మనం గ్రహించాలి. స్వేచ్ఛావ్యాపారాన్ని పూర్తిగా ఈ దేశంలో అమలు జరపడం అసాధ్యం. ఏ పద్ధతైనా మనదేశంలో మనపరిస్థితులనుబట్టే అమలు జరుపుకోవాలి.

ప్రభుత్వం మూర్ఖత్వంతో వ్యవహరించడంలేదు. మతిలోనే చాందసాన్ని విడిచిపెట్టిన తరవాత, ఇతర విషయాలలో చాందసంతో వ్యవహరిస్తున్నారనుకోడం పొరపాటు.

ప్రజలలో తరుణ వయస్సు వచ్చిన వారందరికీ వోటు హక్కు లభించడంతో పరిస్థితులు మారిపోయాయి. దేశ ఆర్థికాభివృద్ధిని ఎవరో కొందరు మేధావులు ఎవరికీ అందుబాటులో లేకుండా చాటున కూర్చుని సర్వం నిర్వహించే పద్ధతికిగాని, వాణిజ్యసభలూ సంఘాలూ దేశ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి నిర్వహించడం కాని ఇప్పుడు సాధ్యంకాదు. ఆర్థిక జాతీయ వ్యవహారాలలో ప్రజలకు బోధించి వారి చేత ఒప్పించి వ్యవహరించాలి. పార్లమెంటు శాసనాలతోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరగవు. ప్రజలే వానిని అమలుజరపాలి.

ప్రస్తుత సంధియుగం అతి క్లిష్టమయినది. దీనికి ఎవరో ఒకరు బాధపడక తప్పదు. దేశమంతా కష్టపడవలసిందే.

వ్యాపారులు పన్నుల భారం ఎక్కువగా ఉన్నదంటే, అందులో న్యాయం లేకపోలేదు. కాని నూరింట 80 వంతు లున్న ప్రజాసామాన్యం పడుతున్న కష్టాలు మాటేమిటి? ఈనాడు ఈ ప్రజలదే నిర్ణయం. దేశ భవిష్యత్తు వీరి చేతులలో ఉంది.

ఏది ఏం జరిగినా భారతీయులు ప్రస్తుత కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిందే. గాంధీజీ మనకు నిర్ణయం ఒకటి బాగా నేర్పారు.

ఒకానొక వ్యవస్థను నెలకొల్పాలనే దృఢసంకల్పంతో ప్రణాళికలు ప్రారంభించాం. ఇవి చాందసంగా నియమసూత్రాలకు అంటిపెట్టుకోవాలనే ఉద్దేశంతో నిర్ణయించినవి కావు. అవసరమయినప్పుడు మార్పులు చేసుకోడానికి అనువైనవి. కాని స్థూలంగా ఈ కార్యక్రమాన్ని దేశం ఆమోదించింది.

రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమాన్ని పార్లమెంటు రూపొందించింది. ఇప్పుడు దానిని సావధానంగా ఆలోచించకుండా విచారించకుండా తిరుగతోడ్డం అవివేకం.

ఇటీవల ఎన్నికలలో కులతత్వమే కాకుండా భాషా ప్రాంతీయతత్వం కూడా తలెత్తడం విచారకరం అని శ్రీ నెహ్రూ అన్నారు. ఆ తత్వాలు కొంత మితంలో ఉంటే చిక్కు లేదు. కాని మితిమీరితే దేశానికంతటికీ ముప్పు తెచ్చిపెట్టగలవు. ఆర్థిక, సామాజిక పునర్నిర్మాణ కార్యక్రమంపై దేశం దృష్టి కేంద్రీకరించిన ఈ సమయంలో ఇటువంటి అప్రధాన విషయాలవల్ల ఎంత అపకారం కలుగుతున్నదో కొందరు గ్రహించడం లేదు.

సంస్కృత ప్రవేశ పరీక్షలు

ఏప్రిల్ 23 న ప్రారంభం

కర్నూలు, మార్చి 20: సంస్కృత ప్రవేశ పరీక్షలు వచ్చేనెల 23 వ తేదీ నుంచీ 27 వ తేదీవరకూ జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యదర్శి ప్రకటించారు.

పరీక్షల వివరాలు, అభ్యర్థుల నిజంనామావళి త్వరలోనే ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటితమవుతాయి.

శ్రీ రామనవరాత్రోత్సవం

కనకు, మార్చి 22: అనంతపురం తాలూకా కనకు గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 4 నుంచి 13 తేదీవరకు శ్రీరామనవరాత్రోత్సవాలు జరుగుతుంది. ఆఖరి రోజున వసంతోత్సవము పట్టాభిషేకము జరుగుతాయి.

కర్నూలు నియోజక వర్గంనుంచి లోక్‌సభకు ఎన్నికైన శ్రీ ఉస్మాన్ అలీఖాన్.

నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ కేదాల లక్ష్మీనరసారెడ్డి.



పార్వతీపురం లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఎన్నికైన శ్రీ దిప్పల నూరికోర.

పరంగట్లు లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ సాదత్ అలీఖాన్.



ఆంధ్రప్రదేశ్ శాసనసభ పంచమ సమావేశానికి గవర్నరు ప్రారంభోత్సవం.



ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావు శాసనసభలో ఆయవ్యయ నివేదికను సమర్పిస్తున్నారు.



భారతి హరిజన సేవకసంఘం కార్యదర్శి 'శ్రీ వినోగిహరి' తాడేపల్లిగూడెంతాలూకా ముదునూరుపాడు వచ్చినప్పుడు తాలూకా హరిజనసేవక సంఘం ఏర్పాటుచేసిన బహిరంగసభలో రాష్ట్రహరిజన సేవకసంఘ కార్యదర్శి శ్రీ నేతి వెంకటచలపతి ప్రసంగిస్తున్నారు. చివరఉన్నవారు జిల్లా హరిజనసేవకసంఘాధ్యక్షుడు శ్రీతుమ్మల పల్లి పిరభద్రరావు.

భారతి హరిజన సేవకసంఘం కార్యదర్శి 'శ్రీ వినోగిహరి' తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో చిన్నపిల్లలు హరిజనులు ప్రదర్శించిన విచిత్ర వేషాలు.

ఒరిస్సాలో మంత్రివర్గ నిర్మాణ సమస్య

పార్టీల సహకారానికి ఉన్న అవకాశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కటక్, మార్చి 23: ఒరిస్సాలో గణతంత్ర పరిషత్తుతో ప్రజాసోషలిస్టులు సహకరించి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయమై, పార్టీకి తగు సలహా యిచ్చేనిమిత్తం అఖిల భారత ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ గంగాశరణ్ సిన్హా యిక్కడికి వచ్చారు. వీరు ఏడురోజులపాటు యితర ప్రతిపక్షాల నాయకులతో సంప్రదింపులు జరుపుతారు. ఈమిశ్రమ ప్రభుత్వం నెలకొనటానికి 7 గురు స్వతంత్రులతో పాటు, కమ్యూనిస్టులుగా నీ ఝార్ఖండ్ పార్టీగాని సహకరించటం అవసరం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంతో ఝార్ఖండ్ పార్టీకి సన్నిహిత సంబంధం ఉండటంవల్ల వీరు ప్రతిపక్షాలతో సహకరించటం జరగదని భావిస్తున్నారు. అసలు స్వతంత్ర సభ్యులు గూడా గణతంత్ర ఏర్పాటు చేసే మిశ్రమ ప్రభుత్వాన్ని సమర్థించే సూచనలు కనిపించటం లేదనీ, గణతంత్ర, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు నాయకులను ఒక కొలికి తీసుకురావటానికిగాను ఒక స్వతంత్ర సభ్యుడు తీవ్రంగా కృషిచేస్తున్నారని తెలుస్తున్నది.

స్వతంత్రులు ఏ విధానాన్ని అనుసరించవలసినది నిర్ణయించుకోటానికి యీ నెల 28 న సమావేశం అవుతున్నారు.

కమ్యూనిస్టులు అటు కాంగ్రెసులోగాని, యిటు గణతంత్రపరిషత్తులోగానీ సహకరించేందుకు సుముఖంగా లేరనీ, అయినప్పటికీ, రాష్ట్రపతి పాలనను మాత్రం వీరుగూడా వ్యతిరేకించటంలేదనీ నమ్మకంగా తెలుస్తున్నది. ఈపరిస్థితుల్లో కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులతో సంప్రతించేనిమిత్తం, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గురుచరణ్ పట్నాయక్ ఎర్నాకులం వెళ్ళారు. శ్రీ అజయ్‌ఘోష్‌తోసహా వీరు తిరిగి యీ 25 న యిక్కడికి వస్తారని అనుకుంటున్నారు.

గణతంత్ర పరిషత్తు కార్యవర్గం గూడా రేపు సమావేశం అవుతున్నది.

ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ యీ నెల 25 న యిక్కడికి వస్తున్నారు.

కాంగ్రెసును తిరిగి రానివ్వం

ఒరిస్సా పరిస్థితిపై పి. యస్. పి. వైఖరి

కటక్, మార్చి 23: ఒరిస్సాలో కాంగ్రెసును తిరిగి ఏ విధంగాను కూడా అధికారంలోకి రానివ్వకుండా చేయడమే ప్రజాసోషలిస్టుపార్టీ అభిమతమని ఆ పార్టీ ప్రతినిధి ఒకరు నేడు రాష్ట్ర కార్యవర్గ సమావేశం తరువాత చెప్పారు. పార్టీ జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు శ్రీ గంగాచరణ్ సిన్హా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పాట్నా, కాళహండి, మహారాజాలు నేడు శ్రీ సిన్హాను కలుసుకుని 75 నిముసాలసేపు చర్చించారు. వీరిద్దరు గణతంత్ర పరిషత్తు నాయకులు.

బొంబాయిలో ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 6 న సమావేశ మవుతుంది. అప్పుడు ఒరిస్సా శాఖ వైఖరి విశదం చేస్తారు.

రాష్ట్రపతి పాలనను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు. అభ్యుదయ, ప్రజాస్వామ్యశక్తులను కాంగ్రెసు అధికారులు నిల్పడానికి ప్రయత్నించారని ఆరోపించారు.

ఢిల్లీలో మెహతాబ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 23: కాంగ్రెసు అగ్రనాయకులతో శ్రీహరి కృష్ణ మెహతాబ్ ఒరిస్సా పరిస్థితిగురించి మరోసారి చర్చించారు. రెండుమూడు రోజులలో ఏ ప్రతిపక్షాలు కాంగ్రెసును సమర్థించేది తేలిపోగలదని కాంగ్రెసువర్గాలు భావిస్తున్నారు.

ఎర్నాకులం, మార్చి 23: ఒరిస్సా రాజకీయపరిస్థితిని కమ్యూనిస్టుపార్టీ పార్లమెంట్‌లో చర్చించింది. ప్రజాస్వామ్యం నెలకొనాలని పార్టీ వైఖరి విశదం కావలదని తెలిపారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు

ఎన్నికైన నెలరోజులలోగా దాఖలుచేయాలని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22: లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల ఎన్నికల సందర్భంలో తమకయిన ఖర్చు వివరాలను తాము ఎన్నికయిన నెలరోజులలోగా అభ్యర్థులు ఆయా ప్రాంతాలరిటర్నింగు అధికారులకు దాఖలుచేయాలని నేడు అధికారిత్వ ప్రకటించారు. ఎన్నికలలో పాల్గొనిన ఓడిపోయిన అభ్యర్థులుకూడా ఎన్నికల సందర్భంలో తాముగాని, తమ ఏజెంట్లుగాని ఎంతెంతఖర్చు పెట్టిందీ చాలా సవివరంగా రిటర్నింగుఆఫీసరుకు తెలియజేయాలి.

ఆఖర్చుల జాబితాలో క్రింది వివరాలు వుండాలనికూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

1. ఖర్చుపెట్టిన తేదీ.
2. ఎందుకు ఖర్చు అయినది? (ప్రయాణఖర్చులా? తినాలాఖర్చులా? ముద్రణఖర్చులా? మరేఖర్చులా?)
3. మొత్తం ఖర్చుఅయిన మొత్తం (చెల్లించినది, చెల్లించవలసినది కలిపి.)
4. డబ్బు చెల్లించినదీ లేదీ.
5. చెల్లించబడిన వారి పేరు, చిరునామా.
6. వోటర్ల సీరియల్ నంబరు.
7. చెల్లించవలసిన బిల్లుల సీరియల్ నంబరు.
8. ఇంకా డబ్బు చెల్లించవలసి వుంటే, ఎవరికి చెల్లించాలి? వారి చిరునామా.

గంగిరెడ్డి విరామ తీర్మానం

సభాపతి నిరాకరణ

హైదరాబాదు, మార్చి 22: ఆదిలాబాదు జిల్లాలోని ఒక గ్రామంలో కొన్ని సంఘ వ్యతిరేక శక్తులు చేస్తున్న పనులవల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించటానికి అనుమతి వేడుతూ సోషలిస్టు సభ్యుడు శ్రీ జి. గంగిరెడ్డి ప్రవేశపెట్టదలచిన విరామ తీర్మానాన్ని సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు త్రోసిపుచ్చారు.

గ్రామ పరిస్థితిని గూర్చి ప్రభుత్వానికేమీ సమాచారం అందలేదనీ, అందిన వెంటనే తగుచర్యలు తీసుకోగలమనీ రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సభవారికి తెల్పారు.

ఆదోని మార్కెట్టు

ఆదోని, మార్చి 22: ఈ నెల 16 వ తేదీతో అంతమైన వారంలో ప్రత్తి, వేరుసెనగ ధరలు క్రింది విధంగా ఉన్నాయి.

ప్రత్తి అరపుట్టి (392 పౌ)

ముంగారి:	రు 140-0-0	రు 142-0-0
ఫారం:	రు 144-4-0	రు 145-4-0
లక్ష్మి:	రు 179-0-0	రు 185-0-0

దూది అర పుట్టి (392 పౌ)

ముంగారి:	రు 305-0-0	రు 320-0-0
ఫారం:	రు 380-0-0	రు 395-4-0
లక్ష్మి:	రు 390-0-0	— —

ప్రత్తిగింజలు 1 రూపాయికి

ముంగారి:	10 పౌ
ఫారం:	8½ పౌ
లక్ష్మి:	11 పౌ

వేరుశెనగ 1 మణుగు (28 పౌ)

పీనట్స్:	రు 6-10-0	రు 6-10-6
కొరనూండెల్:	రు 6-9-0	రు 6-9-6

వేరుశెనగ గింజలు పుట్టి (581 పౌ) 160-164

కీ॥ శే॥ మాధవపెద్ది వెంకట్రామయ్య

సంస్మరణ, మార్చి 21: పాలకీడు అగ్రహారంలో ఒక సభ్యులు నిన్న ఒక సంతాపసభ జరిపి కీ॥ శే॥ మాధవపెద్ది వెంకట్రామయ్యగారి తమకుగల గౌరవ ప్రపత్తులను వ్యక్తపరిచారు.

సభలో ప్రేమయులు మానుమంతి రావు, కె. కాశీవిశ్వేశ్వరరావు, ఎం. వి. ఎస్. శాస్త్రి, అన్నపర్తి ప్రభృతులు మహోపన్యాసాలు చేసి వారి విశేషాలను సూచనలను, ప్రతిభను ప్రదర్శించి ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెల్పారు.

హైదరాబాదులోపల సమీపించి కాశ్మీ

కవితాత్ పండిత దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్న కల్ప" కనిపెట్టినవాడు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు

• హైద్రాబాదు •

ప్రతి నెల 27 తేది. తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్ ఫోన్: 6591

సంప్రదింపు వేళలు: ఉ॥ 9-30 నుండి మ॥ 12-30 వరకు. సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేలు తప్పకుండుటకు విమానంలో చెప్పుడు

"నవరత్న కల్ప వాడండి"

వజ్రాలు మాణిక్యాలు ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేదికములు నీలమణులువగైరా తొమ్మిది విలువల రాళ్లు కలిసినవి.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్త దోషం, దీర్ఘవ్యాధులు, నూర్నవ్యాధులు పోగొట్టి పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది.

ఉచిత లిటరేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMAC
Jullundur City (India)
Grams: "Navratna"



గండిక్షేత్రం భూమా ఆర్గనైజర్ శ్రీ గీతావాణి ఆధ్యాత్మిక ప్రచారము పాదులు బహుశ్రీ శ్రీరామ అపూర్వ ప్రబోధముతో సంపూర్ణ ఉత్తర దేశ యాత్ర 69 రోజులు

సంధ్యాశ్రమ ఉద్ధారకులు సభ్యాత్మతి ఎడిటరుగానుండి యుచుండు, పూజ్య శ్రీ సదానందస్వామి వారి

కాశీ, బొంబాయి, కలకత్తా, కాశ్మీరు, బదరీలు. 24-4-57 నెల్లూరు నుండి ట్రైను బయలుదేరును. 21-4-57 బెంగుళూరు నుండియు, 24 వ తేది సంధ్యాల నుండియు స్పెషల్ క్యారేజీలలో బండితో కల్పుదుము.

3 వ క్లాస్ టిక్కెట్ భోజనంతో రు. 248 లు బెజవాడ 25 వ తేదీ, హైదరాబాదు 28, 29 తేదీలలో బండి ఎక్కిన రు. 240 టిక్కెట్ 18 తే 5-4-57 ది లోపున రు. 25 అడ్వాన్సుసంపు సీటురిజర్వు చేసుకొనుము.

వివరములకు: డాక్టరు జి. సుందర్రావు, అర్గనైజరు, సుందర యాత్రా స్పెషల్, బద్వేలు. కడపజిల్లా.



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6& 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.